Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 119 | హైదరాబాద్ | శుక్రవారం 20 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



తొక్కుకుంటూ వస్తా
అన్న సీఎం వార్నింగ్..

## కాంగ్రెస్ సీనియర్లకే!

ఆయనకు వ్యతిరేకంగా
అసమ్మతి సమావేశాలు

వందేమాతరం గేయం ఆలాపన
బహిష్కరణ దుర్మార్గం

కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, మార్చి 19 : 'కాంగ్రెస్ పార్టీలో ఎంతో మంది సీనియర్ నాయకులున్నరు. వాళ్లందరినీ తొక్కుకుం టూ వెళ్లి రేవంత్‌రెడ్డి సీఎం పదవి తెచ్చుకున్నడు. ఈ మధ్య కొంతమంది సీనియ ర్లు ఆయనకు వ్యతిరేకంగా అసమ్మతి మీటింగులు పెడుతున్నరు. వాళ్లను ఉద్దేశించే సీఎం అసెంబ్లీలో ఆ వార్నింగ్ ఇచ్చి నట్లు ఉంది' అని కేంద్ర హోంశాఖ సహా య మంత్రి బండి సంజయ్ అన్నారు. పరాభవ నామ సంవత్సరం సందర్భంగా కరీంనగర్ మహాశక్తి ఆలయంలో గురువారం ఆయన ప్రత్యేక

- మిగతా 2వ పేజీలో



స్టోరీతో వస్తే

# రీల్‌తో వెళ్లేలా..

సినీ పరిశ్రమకు సింగిల్ విండో విధానం

తెలంగాణ గద్దర్ సినీ అవార్డులు-2025 ప్రదానోత్సవంలో సీఎం రేవంత్

చిత్ర పరిశ్రమకు గమ్యస్థానంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తాం

గ్లోబల్ సినీ హబ్‌గా తీర్చిదిద్దుతాం..

సామాజిక సమస్యలపరిష్కారానికి సినిమాలు దోహదపడాలన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్, మార్చి 19 (ప్రజాతీర్పు):**

సినీ పరిశ్రమకు సంబంధించిన అన్ని అనుమతులు ఒకే దగ్గర లభించేలా సింగిల్ విండో విధానాన్ని తీసుకువస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. కేవలం స్టోరీతో సంప్రదిస్తే సినిమా పూర్తి చేసుకుని రీల్‌తో వెళ్లే విధంగా వెంట వెంటనే జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఐటీ, ఫార్మా పరిశ్రమకు సమానంగా సినీ పరిశ్రమను గుర్తించామని, చిత్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. గురువారం హైటెక్స్‌లో తెలంగాణ గద్దర్ సినీ అవార్డులు--2025 ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డులను ఇవ్వడం మా ప్రభుత్వం బాధ్యతగా భావించింది. హైదరాబాద్ అంటే కేవలం

- మిగతా 2వ పేజీలో

## రైతు నామ సంవత్సరం

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలో సీఎం

22న రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని వెల్లడి



## ఇంధన వనరులపై దాడులా?

తీవ్రంగా ఖండించిన భారత్

చర్చలు, దౌత్యమే మార్గం: మోదీ

యుద్ధ పరిణామాలపై ఆందోళన

ఒమన్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేసియా అధినేతలతో సంభాషణ

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో కీలక ఇంధన వనరులపై దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. "ప్రపంచమంతటినీ ఎంతగానో కలతకు గురి చేసే అంశమిది. ఇప్పటికే ఒడిదొడుకుల్లో ఉన్న అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌ను ఈ దాడులు మరింతగా దెబ్బ

- మిగతా 2వ పేజీలో



## ఇంటర్నెట్‌పై ఇరాన్ గురి?

నెక్స్ టార్గెట్ హోర్ముజ్‌లోని సీకేబుళ్లపైనే!

ఎర్రసముద్రం అడుగు నుంచి 20 కేబుళ్లు

హౌతీలతో కలిసి వాటిని కత్తిరించే ప్లాన్

అదే గనుక జరిగితే ప్రపంచం అల్లకల్లోలం

స్తంభించిపోనున్న వీడియో కాల్స్, ఈమెయిల్స్, బ్యాంకింగ్, టెక్నాలజీ రంగాలు, ఏఐ సేవలు, ప్రపంచ ఇంటర్నెట్ మొత్తం

మీడియా కన్సల్టింగ్ సేవలు

- 2లో



# రూ 3.29 లక్షల కోట్లతో బడ్జెట్ పద్దు

ఈసారి బడ్జెట్‌పై చంద్రబాబు సొబగులు

విజన్-2034 పేరిట బడ్జెట్‌కు రూపకల్పన

కొత్త పథకాల్లేనట్టే.. పాతవాటికే అంకెల మార్పు

నేడు ఉదయం క్యాబినెట్ భేటీలో ఆమోదం

శాసనసభలో భట్టి.. మండలిలో దుద్దిళ్ల పద్దు

**హైదరాబాద్, మార్చి 19 (ప్రజాతీర్పు):**

తెలంగాణ రాష్ట్ర 2026-27 ఆర్థిక బడ్జెట్‌ను నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు పూర్తిచేసింది. మొత్తం రూ.3.29 లక్షల కోట్లతో పద్దును ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్టు ఆర్థికశాఖ అధికారుల్లో చర్చ జరుగుతున్నది. ఈ బడ్జెట్‌పై శుక్రవారం ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరుగనున్నది. ఈ భేటీలోనే ఈ బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలుపనున్నది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెడుతారు. శాసనమండలిలో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకురానున్నారు. ఈసారి బడ్జెట్‌పై పొరుగు రాష్ట్ర సీఎం చంద్రబాబు ప్రభావం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదని, ఆయన భ్రమలను అందిపుచ్చుకొన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. విజన్-2034 పేరుతో బడ్జెట్‌ను రూపొందించినట్టు

- మిగతా 2వ పేజీలో



## ప్రభుత్వ వైఫల్యాలు ప్రతిపక్షానికి బలం

పాలనా వైఫల్యాలు కొనసాగితే ప్రజల్లో అసంతృప్తి

సమృద్ధిగా వర్షాలు, నిరుద్యోగం పెరిగే అవకాశం

తెలంగాణ భవన్‌లో పండితుల పంచాంగ శ్రవణం

హాజరైన కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు

హైదరాబాద్, మార్చి 19 : ప్రభుత్వంలో ఉన్న లోటు పాట్లు, పాలనా వైఫల్యాలు కొనసాగితే ప్రజల్లో అ సంతృప్తి పెరిగి, ప్రతిపక్షానికి గణనీయంగా బలం చేకూరే అవకాశం ఉందని వేద పండితులు మృత్యుంజయ

- మిగతా 2వ పేజీలో



## ఎల్‌పీజీ పరిస్థితి ఆందోళనకరమే!

కానీ డిస్ట్రిబ్యూటర్ల వద్ద నిల్వలు అయిపోలేదు

కేంద్ర పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ

న్యూఢిల్లీ, మార్చి 19: దేశంలో వంట గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌లు పశ్చిమాసియాలో యుద్ధానికి ముందున్న సాధారణ స్థాయిలకు చేరుకుంటున్నాయి. దీంతో పరిస్థితి క్రమంగా సాధారణ స్థాయికి చేరుకుంటోందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. అయితే యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో సరఫరాలో అంతరాయాల

- మిగతా 2వ పేజీలో



# పశ్చిమాసియా భగ్గు

ఇరాన్ సౌత్‌పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడి

ప్రతీకారంగా ఖతార్‌లోని రస్ లఫాన్‌లో ఇరాన్ విధ్వంసం

దెబ్బతిన్న ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ రిఫైనరీ

సౌదీ, యూఏఈ, కువైట్ చమురు క్షేత్రాలపైనా దాడులు

ఆపకుంటే మేమూ యుద్ధంలోకి వస్తాం.. సౌదీ హెచ్చరిక

ఇరాన్ వెనక్కు తగ్గకుంటే నాశనం చేస్తాం: ట్రంప్

దాడులతో నిలిచిపోయిన గ్యాస్, చమురు ఉత్పత్తి

భారత్ సహా ప్రపంచ దేశాలపై తీవ్ర ప్రభావం

- 2లో

## రూ 3.29 లక్షల కోట్లతో బడ్జెట్ పద్దు

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం. ప్రజల సంక్షేమాన్ని, తెలంగాణ రాష్ట్ర వాస్తవిక అభివృద్ధిని పక్కనబెట్టి ఒక ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అంటూ ఆర్భాటానికి పోయినట్టు తెలిసింది. దీంతోపాటు తెలంగాణ విజన్-2047 డాక్యుమెంట్ పేరుతో ఫోర్త్ సిటీకి ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్టు తెలుస్తున్నది. మూసీ పునరుజ్జీవం, ఆర్ఆర్ఆర్, ఎయిర్‌పోర్ట్‌లు, హైదరాబాద్ మెట్రో రెండో దశ, సిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి వాటికి భారీగా నిధుల కేటాయింపు ఉండే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. రాష్ట్ర ప్రగతిలో అత్యంత ప్రాధాన్యం కలిగిన సాగునీటి రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం గత బడ్జెట్‌లో అత్తెసరు నిధులనే కేటాయించింది. ఆ బడ్జెట్‌లో పాలమూరు-రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టులకు నామమాత్రంగానే నిధులను కేటాయించింది. బడ్జెట్‌లో సాగునీటి రంగానికి సంబంధించిన కేటాయింపుల్లో సింహభాగం నిధుల్లో ప్రధానంగా నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకే ప్రాధాన్యతనిచ్చింది. ఆయా జిల్లాల్లోని ప్రాజెక్టులకే ప్రభుత్వం పెద్దపీట వేసింది. దేవాదుల, వరదకాలువ తదితర ప్రాజెక్టులకు కొద్దిమేర నిధులనే విదిల్చింది. చనాకా కొరాట, నీల్వాయి, మత్తడి, ర్యాలీవాగు, జగన్నాథ్‌పూర్, కాళేశ్వరం, నిజాంసాగర్ ఆధునికీకరణకు నిధుల కేటాయింపుల్లో భారీగా కోత విధించింది. కేటాయించిన అరకొర నిధులను సైతం సర్కారు వెచ్చించని దుస్థితి నెలకొన్నది. తాజా బడ్జెట్‌లోనైనా అన్ని జిల్లాలకు, ప్రాజెక్టులకు నిధులను కేటాయిస్తుందా? అనే చర్చ కొనసాగుతున్నది. ఈసారి కూడా రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి పెద్దగా నిధుల కేటాయింపులు లేవని, అంతా కలిసి రూ.25 వేల కోట్లకు కొద్దిగా అటూ ఇటుగా ఉండొచ్చని తెలిసింది.

## ఇంధన వనరులపై దాడులా?

(మొదటి పేజీ తరువాయి)

తీస్తాయి"అంటూ ఆందోళన వెలిబుచ్చింది. ఇరాన్‌లోని సౌత్ పార్స్ చమురు క్షేత్రాలపై ఇజ్రాయెల్ దాడి, ప్రతీకారంగా ఖతర్‌లోని ఎల్ఎన్‌జీ క్షేత్రం రస్ లఫాన్‌తో పాటు సౌదీ అరేబియాలో అతి పెద్ద చమురు క్షేత్రమైన ఆరాంకోపైనా ఇరాన్ దాడులు కలకలం రేపడం తెలిసిందే. ఇవి భారత్‌ను తీవ్రంగా కలచివేసినట్టు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. పౌర సదుపాయాలు, ఇంధన వనరులపై దాడులు కూడదని భారత్ ముందునుంచీ చెబుతూనే వస్తోందని గుర్తు చేశారు. వాటికి తక్షణం తెర దించాలని గురువారం మీడియా సమావేశంలో ఆయన సూచించారు. భారత ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో 40 శాతానికి పైగా ఖతర్ నుంచి వస్తుండటం తెలిసిందే. పశ్చిమాసియా తాజా పరిణామా లపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వెలిబుచ్చా రు. ఈ విషయమై పలువురు దేశాధినేతలతో ఆయన వేర్వేరుగా సంభాషించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిఖ్, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, జోర్డాన్ రాజు అబ్దుల్లా--2తో ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియాలో తాజా పరిస్థితులను గురించి వారితో లోతుగా చర్చించారు. అధినేతలతో చర్చలు ఫలప్రదంగా సాగినట్టు ఎక్స్ పోస్టుల్లో ఆయన వెల్లడించారు. పశ్చిమాసియా విషయమై ఆందోళనలతో వారంతా ఏకీభవించినట్టు తెలిపారు. "అబ్దుల్లా--2, తారిఖ్‌తో చర్చల సందర్భంగా జోర్డాన్, ఒమన్ ప్రజలకు ఈద్ శు భాకాంక్షలు తెలిపా. ఇంధన వనరులపై దాడులను ఖండించా"అని తెలిపారు.

## ఎల్‌పీజీ పరిస్థితి ఆందోళనకరమే!

(మొదటి పేజీ తరువాయి)

వల్ల హోటళ్లతోపాటు వాణిజ్య వినియోగదారులపై విధించిన పరిమితులు ఇంకా అమల్లో ఉండటంతో ఇబ్బందులు తప్పడంలేదు. మరోవైపు ఆందోళనలతో చేసే గృహావసర వంట గ్యాస్ బుకింగ్‌లు తగ్గుముఖం పడుతున్నాయని పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న ఎల్‌పీజీని గృహ వినియోగదారులకు సరఫరా చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ఎల్‌పీజీ (సరఫరా) పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉందని, అయితే ఏ ఒక్క ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ వద్ద నిల్వలు పూర్తిగా అయిపోలేదని పేర్కొన్నారు. గత రెండు వారాల్లో దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తి 40 శాతానికి పైగా పెరిగిందని తెలిపారు. ప్రభుత్వరంగంలోని మూడు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు యుద్ధానికి ముందున్న సాధారణ స్థాయిలోనే ఎల్‌పీజీ రీఫిల్ల డెలివరీలు చేస్తున్నాయన్నారు. కాగా, ఎల్‌పీజీ బుకింగ్‌లకు సంబంధించిన సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ కేంద్ర ప్రభుత్వం గురువారం సూచించింది.

## ప్రభుత్వ వైఫల్యాలు ప్రతిపక్షానికి బలం

(మొదటి పేజీ తరువాయి)

శర్మ, ఫణీంద్ర శర్మ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే, ప్రత్యామ్నా య శక్తిగా ప్రతిపక్షం ఎదిగే పరిస్థితులు ఏర్పడతాయని వెల్లడించారు గురువారం తెలంగాణ భవన్‌లో పరాభవ నామ సంవత్సరం ఉగాది పంచాంగ శ్రవణం పఠించా రు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనమండలి పక్షనేత మధుసూదనాచారి, పలువురు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి సంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు పంచాంగ శ్రవణం చేసి, ఈ ఏడాది పరిస్థితులపై అభిప్రాయాలను వెల్లడించారు. విద్యా విధానంలో జరుగుతున్న మార్పులు విద్యార్థులకు నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని, యువత పక్కదారి పట్టే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోతే నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అంతర్జాతీయంగా విదేశీ శక్తుల కుట్రలను మన దేశ సైనికులు సమర్థవంతంగా ఎదుర్కొంటారని, అయితే ఇరుగు పొరుగు దేశాలతో కొన్ని ఉద్రిక్తతలు లేదా ఘర్షణలు చోటుచేసుకునే అవకాశముందని వివరించారు. వ్యవసాయరంగంలో ఈ సంవత్సరం మంచి వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని, చెరువులు, జలాశయాలు నిండిపోతాయని తెలిపారు. ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలు బాగా పండే అవకాశం ఉందని, రైతుల ఆత్మహత్యలు తగ్గే సూచనలు ఉన్నాయని చెప్పారు. అయితే బంగారం, వెండి, ఆహార ధాన్యాల ధరలు పెరిగే అవకాశం ఉందని, కూరగాయల ధరలు కొంతవరకు తగ్గవచ్చని తెలిపారు.

## కాంగ్రెస్ సీనియర్లకే!

(మొదటి పేజీ తరువాయి)

పూజలు నిర్వ హించారు. అనంతరం చైతన్యపురిలో మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆశీర్వదిస్తే గెలిచి సీఎం పదవిలోకి వచ్చానని చెబితే అందరూ హర్షిస్తారే తప్ప, తొక్కుకుంటూ పదవుల్లోకి వస్తామనడం ఏమిటో రేవంత్‌కే తెలియాలన్నారు. తొక్కుకుంటూ వస్తున్న రేవంత్‌రెడ్డిపైనే రాహుల్‌గాంధీ సైతం ఆధారపడి ఐదు రా ష్ట్రాల ఎన్నికల బాధ్యతలను అప్పగించారని వ్యాఖ్యానించారు. ఆ ఎన్నికల్లో సర్వేల నుంచి, నగదు సమకూర్చే వరకు అన్ని బా ధ్యతలు రేవంత్‌రెడ్డికే అప్పగించారని, ఇదే విషయంపై మొన్న ఢిల్లీ వెళ్లి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పెద్దలతో చర్చించారని ఆరోపించారు. సీఎం వాడుతున్న భాషను చూసి జనం అసహ్యించుకుంటున్నారని అని అన్నారు. బీఆర్ఎస్ నేతల భాష సైతం అట్లాగే ఉన్నదని, రెండు పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉన్నదని విమర్శించారు. అందులో భాగంగానే కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలపై బీఆర్ఎస్ నేతలు నిలదీయడంలేదని, బీఆర్ఎస్ నేతల అవినీతిపై కాంగ్రెస్ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా అధిగమిస్తూ 2019 నుంచి 'కిసాన్ సమ్మాన్ నిధి' పేరుతో ఏటా మూడుసార్లు రైతుల అకౌంట్లో నేరుగా డబ్బులు జమ చేస్తోందన్నారు మొన్న 22వ విడతగా మొత్తం 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18,640 కోట్లు జమ చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్ర భుత్వం తెలంగాణలో రైతు భరోసా పథకాన్ని ఎందుకు సంపూర్ణంగా అమలు చేయ డం లేదని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వచ్చే జూన్ నాటికి మొత్తం 6 వాయిదాలు వేయాల్సి ఉందని, కానీ ఇప్పటి వరకు 3 వాయిదాలు మాత్ర మే చెల్లించారన్నారు. రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులు, 20 లక్షల మంది కౌలు రైతులు, దాదాపు 50 లక్షల మంది వ్యవసా య కూలీలు ఉన్నారన్నారు. రైతులు, కౌలు రైతులకు కలిపి ఏటా రూ.13,500 కోట్లు జమ చేయాలన్నారు. వ్యవసాయ కూలీలకు రూ.6 వేల కోట్లు ఈ రెండు కలిపి 19,500 కోట్లు జమచేయాలన్నారు. జూన్ తో కలిపితే 6 వాయిదాలు(3 ఏళ్లు) కలిపి 58 వేల 500 కోట్ల సొమ్మను రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉందన్నారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 17 వేల కోట్లు మాత్రమే జమ చేసిందన్నారు.

# రైతు నామ సంవత్సరం

### ఉగాది వేడుకలో సీఎం.. 22న రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని వెల్లడి



రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజు చేయడమే లక్ష్యంగా తమ పాలన కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని రైతు నామ సంవత్సరంగా మారుస్తామని వెల్లడించారు. గురువారం రవీంద్రభారతిలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో 70 శాతం కుటుంబాలు వ్యవసాయాధారితంగానే మనుగడ సాగిస్తున్నాయని చెప్పారు. ఈ దృష్ట్యా వ్యవసాయరంగ సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీతో రైతులను రుణ విముక్తులను చేశామని.. రూ. 18 వేల కోట్లను రైతు భరోసా కోసం ఖర్చు చేశామని వివరించారు. ఈ నెల 22న మరో విడత రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. గతంలో రైతులను వేధించిన ధరణి భూతాన్ని పారదోలి భూభారతితో భూ సమస్యలు పరిష్కరించామని గుర్తుచేశారు. ప్రకృతి వైపరీత్యాల విషయంలో ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటోందని సీఎం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఉగాది కొత్త పంచాంగాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పండితులు వేదాశీర్వాదం అందించారు. అనంతరం వేద పండితులు, ఆలయాల్లో సేవలందిస్తున్న కళాకారులను సన్మానించారు.

### ఈసారి మంచి వర్షాలే..

పరాభవ నామ సంవత్సరంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉండి మంచి వానలు కురుస్తాయని.. ఫలితంగా తెలంగాణ వ్యవసాయ తల్లిగా ధాన్యాగారంగా మారుతుందని పౌరాణికులు, శృంగేరి ఆస్థాన పండితులు బాచంపల్లి సంతోషకుమార్ శాస్త్రి పేర్కొన్నారు. శ్రీ పరాభవ ఉగాది వేడుకల్లో ఆయన ప్రభుత్వపక్షాన పరాభవ నామ పంచాంగాన్ని చదివి గోచార వివరాలు వెల్లడించారు. తెలంగాణ ఆరోగ్య శాఖలో అద్భుత ప్రక్షాళన జరుగుతుందని.. ప్రజారోగ్యానికి సంబంధించిన చర్యలు, మెరుగైన వైద్య వసతి కల్పించడంలో సానుకూలత ఉంటుందన్నారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖల పరంగా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. ప్రభుత్వం కఠిన నిర్ణయాలు అవలంభించకుంటే ఈ సంవత్సరం ఆర్థిక ఒడిదొడుకులు తప్పవన్నారు. ఒప్పందాలు, భాగస్వామ్యం, ఇతర రాష్ట్రాలతో నీటి పంపకాల లాంటి వ్యవహారాల్లో జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుందని.. రాష్ట్రానికి ఖర్చులు బాగా పెరుగుతాయని పేర్కొన్నారు. పరిపాలనలో రాజుకు, మంత్రులకు మధ్య ఆధిపత్యాలను కోరుకొనే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని చెప్పారు. అయితే ధర్మంగా ఉండేవారికి మాత్రం ఈ ఆధిపత్యంలోనూ విజయం లభిస్తుందని వివరించారు. తులారాశిలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ సంవత్సరం సానుకూల పరిస్థితులే ఉన్నాయని.. నడుస్తున్న దశా బలం, గోచార బలం, సమర్థత, వబలం వల్ల సవాళ్లను అధిగమించి తిరుగులేని ఆధిపత్యం సాధించే అవకాశం ఉందని సంతోషకుమార్ శాస్త్రి చెప్పారు.

# ఇంటర్నెట్‌పై ఇరాన్ గురి?

### నెక్స్ టార్గెట్ హోర్ముజ్‌లోని సీకేబుళ్లపైనే!

టెహ్రాన్, మార్చి 19: హోర్ముజ్ జలసంధిలో ఆంక్షలు విధించి, ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం తీసుకొచ్చిన ఇరాన్ ఇప్పుడు తన ప్లాన్ మార్చుకుంది. హోర్ముజ్ జలసంధిలో ఉన్న ఇంటర్నెట్ కేబుళ్లే అని.. హౌతీలతో కలిసి వాటిని కత్తిరించబోతుం దని ఇంటర్నేషనల్ వార్త సంస్థలు కథనాలు వెల్లడించాయి. అదే గనుక జరిగితే ప్రపంచం అల్లకల్లోలం అవుతుందని అందోళవ్యక్తం చేస్తున్నాయి. అన్ని వ్యవస్థలు స్తంభించిపోతాయి. కీలక రంగాలు అన్ని కూడా మూతప డిపోతాయి. భారతదేశంతో పాటు, పలుదేశాల ఆర్థికవ్యవస్థలు ఘోరంగా దెబ్బతింటాయని తెలిపాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధం మూడో వారంలోకి ప్రవేశించింది. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని దిగ్బంధించి, ప్రపంచానికి ఇంధన సరఫరాలను స్తంభింపచేస్తోం ది. అయితే మరోపక్క కీలకమైన సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుళ్లు హోర్ముజ్ గుండానే వెళ్తాయి. చమురు సంస్థలను లక్ష్యంగా చేసుకుని యుద్ధం రెండో దశలోకి ప్రవేశించిన నేపథ్యంలో, టెహ్రాన్ తదుపరి ఇంటర్నెట్ కేబుళ్లను టార్గెట్ చేసుకుంటుందని సమాచారం. ఎర్ర సముద్రంలోని బాబ్ ఎల్-మం డ్‌పై కూడా ఇరాన్ ప్రాక్సీ హౌతీలు దాడి చేయవచ్చనే భయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ డిజిటల్ లైన్లు కూడా సముద్రగర్భ కేబుళ్ల రూపంలో ఈ మార్గాల గుండా వెళ్తా యి. ఇరాన్ హోర్ముజ్ జలసంధికి అడ్డంగా సముద్ర మైన్లను అమర్చింది. ఇది షిప్పింగ్ లైన్లు, బీమా కంపెనీలను భయపెట్టి, సురక్షిత మార్గాలు క్లియర్ అయ్యే వరకు అన్ని రకాల రాకపోకలను నిలిపివేసేలా చేసింది. ఇంత లో, ఎర్ర సముద్రంలో, యెమెన్‌కు చెందిన హౌతీ గ్రూపులు ప్రయాణిస్తున్న నౌకలపై కాల్పులు జరుపుతున్నాయి. ఆ ఇరుకైన జలమార్గాన్ని కూడా ప్రమాదకర ప్రాంతంగా మారుస్తున్నాయి. ఈ రెండు కీలక ప్రదేశాలు సముద్రగర్భంలో వేయబడిన ఫైబర్- ఆప్టిక్ కేబుళ్ల భారీ వలయంపైనే ఉన్నాయి. ఈ సన్నని తీగలు వేలాది కిలోమీటర్ల మేర విస్తరించి, వీడియో కాల్స్, ఈ-మెయిల్స్ నుంచి బ్యాంకింగ్ బదిలీలు, ఏఐ సేవల వరకు, ప్రపంచ ఇంటర్నెట్‌కు శక్తినిచ్చే దాదాపు మొత్తం డేటాను మోసుకెళ్తాయి. ఎర్ర సము ద్రం, హోర్ముజ్ జలసంధిలో కనీసం 20 సముద్రగర్భ కేబుళ్లు ఉన్నాయి. ప్రపంచ టెలికాం, డేటా సెంటర్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పరిశ్రమ వార్తల వెబ్‌సైట్ అయిన కెపాసిటీ గ్లోబల్ నివేదిక ప్రకారం, ఎర్ర సము ద్రం గుండా 17 సముద్రగర్భ కేబుళ్లు వెళు _న్నాయి. ఈ కేబుల్స్ యూరప్, ఆసియా, ఆఫ్రికాలను అనుసంధానించే ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో ప్రధాన భాగాన్ని మోసుకెళ్తాయి. హోర్ముజ్ జలసంధిని దాటే కేబుల్స్ కూడా అంతే ముఖ్యమైనవి. కేబుల్ డేటాకు ప్రముఖ మూలమైన టెలిజియోగ్రఫీ నివేదిక ప్రకారం, పర్షియన్ గల్ఫ్‌లో చురుకుగా ఉన్న సముద్రగర్భ కేబుల్స్‌లో ఏఏఈ1, ఫాల్కన్, గల్ఫ్ బ్రిడ్జ ఇంటర్నేషనల్ కేబుల్ సిస్టమ్, టాటా-టీజీఎన్ గల్ఫ్ ఉన్నాయి. ఈ లైన్లు భారతదేశ విదేశీ డేటా కనెక్షన్లకు నేరు గా మద్దతు ఇస్తాయి.

### కేబుళ్లను కట్ చేస్తే మరమ్మతులు అసాధ్యమే..

ఎర్ర సముద్రం, హోర్ముజ్ జలసంధి రెండు మార్గాలూ మూసుకుపోవడంతో, మ రమ్మతు పనులు దాదాపు అసాధ్యమవుతాయి. తెగిపోయిన కేబుళ్లను సరిచేయడాని కి అవసరమైన ప్రత్యేక నౌకలు ఆ ప్రాంతంలోకి సురక్షితంగా ప్రవేశించలేవు. మైన్ దాడి లేదా ఉద్దేశపూర్వక కోత వల్ల లైన్లు తెగిపోతే వారాలు లేదా నెలల తరబడి పనిచేయకుండా పోవచ్చు. భీకర సైనిక దాడులు జరుగుతున్న ప్రాంతాలలో కేబుల్ నౌకలు పనిచేయవని, అది చాలా ప్రమాదకరమని టెలిజియోగ్రఫీకి చెందిన అలన్ మౌల్డిన్ చెప్పినట్లు బ్లూమ్బెర్గ్ పేర్కొంది. నెట్‌వర్క్ సంస్థ కెంటిక్లో ఇంటర్నెట్ విశ్లేషణ డైరెక్టర్‌గా ఉన్న ఇంటర్నెట్ విశ్లేషకుడు డగ్ మాడోరీ, ప్రస్తుత ప్రమాదాల గురించి హెచ్చరించాడు. రెండు కీలక మార్గాలను ఏకకాలంలో మూసివేయడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర అంతరాయం కలిగించే సంఘటన అవుతుందని ఆయన పేర్కొన్నారు.

## స్టోరీతో వస్తే రీల్‌తో వెళ్లేలా..

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ హబ్, బిర్యానీ మాత్రమే కాదు.. ఇదొక సినిమా హబ్‌కు కేరాఫ్ అడ్రస్. భారతీయ సినీ పరిశ్రమకు గమ్యస్థానంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌కు చార్మినార్‌లోని చార్ మినార్ల లాగా ఎన్టీఆర్, ఏఎన్నార్, రామానాయుడు, కృష్ణ..ఈ నలుగురు సినీ పరిశ్రమను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. రామోజీరావు ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేసి హైదరాబాద్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేశారు. ప్రభాకర్‌రెడ్డి సినీ కార్మికుల కోసం తన సొంత స్థలాన్ని ఇచ్చారు. ఆనాడు సినీ రంగంలో ఏ సమస్య వచ్?చనా ముందుండే దాసరి నారాయణరావును కూడా స్మరించుకోవాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌ను గ్లోబల్ సినీ హబ్ గా తీర్చిదిద్దేందుకు మా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇటీవల నెట్ ఫ్లిక్స్ తమ సంస్థను హైదరాబాద్ లో ఏర్పాటు చేసింది. నెట్ ఫ్లిక్స్ వచ్చిందంటే హైదరాబాద్‌కు హాలీవుడ్ వచ్చినట్టే. గద్దర్ ఒక చైతన్యం.. ఒక స్ఫూర్తి. తన పాటతో వేలాది మందిలో చైతన్యం తీసుకువచ్చిన ఆయన పేరుతో ఈ అవార్డులు ఇవ్వడం సంతోషం. సినిమా అనేది చాలా శక్తివంతమైన ఆయుధం. సమాజాన్ని చైతన్యపరిచేందుకు దీన్ని సాధనంగా ఉపయోగించుకోవాలి.

సామాజిక బాధ్యతను గుర్తెరిగి గద్దర్ స్ఫూర్తితో సామాజిక సమస్యల పరిష్కారానికి సినిమా ద్వారా సందేశం అందించాలి..'అని సీఎం సూచించారు. 'తెలంగాణ ఆత్మను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు గద్దర్. ఆయన పేరిట అవార్డులు ఇవ్వడం అంటే ప్రభుత్వ ఆలోచన ఏమిటో ప్రపంచానికి చెప్పడమే. తెలుగు చిత్ర పరిశ్రమ హాలీవుడ్ స్థాయికి ఎదిగింది. అనేక సందేశాత్మక సినిమాలు ప్రజల్లో మార్పునకు నాంది పలికాయి.

అయితే గత పాలకులు 10 ఏళ్ల పాటు సినిమా అవార్డులు ఇవ్వలేదు. కానీ తెలుగు సినిమా తెలంగాణకే పరిమితం కాకుండా ప్రపంచానికే తలమానికం కావాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి గద్దర్ పేరిట సినిమా అవార్డులను తిరిగి ప్రారంభించారు..'అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.

# పశ్చిమాసియా భగ్గు

న్యూఢిల్లీ, మార్చి 19: పశ్చిమాసియా తగలబడుతోంది. మూడు వారాలుగా సాగుతున్న ఇరాన్- అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధంలో తాజాగా ఇరుపక్షాలు పరస్పరం అత్యంత కీలకమైన చమురు, సహజవాయు క్షేత్రాలు, రిఫైనరీలు, ఇతర ఇంధన మౌలిక వసతులపై భీకర దాడులు మొదలుపెట్టాయి. దీంతో ప్రపంచాన్ని చమురు, గ్యాస్ ధరల మంటలు చుట్టుముట్టాయి. ఇరాన్‌కు వెన్నెముక వంటి సౌత్‌పార్స్ సహజ వాయు క్షేత్రంపై ఇజ్రాయెల్ బుధవారం క్షిపణి దాడులు చేయటంతో ఇరాన్ ప్రతీకారంతో చెలరేగిపోయింది. పొరుగున ఉన్న ఖతార్‌కు జీవనాడి వంటి రస్ లఫాన్ పారిశ్రామిక నగరంలోని సహజవాయు క్షేత్రం, రిఫైనరీపై క్షిపణులు, డ్రోన్లతో గురువారం విరుచుకుపడింది. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద సహజవాయు (ఎల్ఎన్‌జీ) సరఫరాదారు అయిన ఈ క్షేత్రం తీవ్రంగా దెబ్బతిన్నది. మరోవైపు ఎర్ర సముద్రం ఒడ్డున ఉన్న సౌదీ అరేబియాకు చెందిన కీలకమైన సామ్‌రెఫ్ రిఫైనరీపై కూడా ఇరాన్ డ్రోన్ దాడులు చేసింది. ఇటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లోని చమురు మౌలిక వసతులపై దాడులు కొనసాగించింది. ఈ దాడులు ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించాయి.

### మేమూ యుద్ధంలోకి దిగుతాం: సౌదీ

ఇరాన్ తరచూ తమదేశంపై దాడులు చేస్తుండటంతో సౌదీ అరేబియా గురువారం తీవ్ర హెచ్చరికలు జారీచేసింది. దాడులు ఆపకుంటే తాము కూడా యుద్ధంలోకి దిగాల్సి వస్తుందని సౌదీ విదేశాంగమంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్ గురువారం హెచ్చరించారు. సహనానికి కూడా హద్దు ఉంటుందని స్పష్టంచేశారు. రియాద్ నగరం, ఇతర చమురు రిఫైనరీలపై ఇరాన్ ప్రయోగించిన 5 బాలిస్టిక్ క్షిపణులను కూల్చివేసినట్లు పేర్కొన్నారు. ఒకవేళ సౌదీ కనుక యుద్ధంలో అడుగుపెడితే.. ఆ దేశంతో రక్షణ ఒప్పందం ఉన్న పాకిస్థాన్ కూడా సౌదీకి రక్షణగా యుద్ధంలోకి దిగాల్సి ఉంటుంది. కాగా, ఖతార్, యూఏఈ కూడా ఇరాన్‌కు హెచ్చరికలు జారీచేశాయి. తమదేశంలోని ఇరాన్ రాయబారులు 24 గంటల్లోగా దేశం విడిచి వెళ్లాలని ఖతార్ గురువారం ఆదేశించింది.

### దాడులు జరిగింది వీటిపైనే...

**1. రస్ లఫాన్**

ఈ గ్యాస్ క్షేత్రం ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ఎన్‌జీ ఉత్పత్తిదారు. దీనిని ఖతార్ ఎనర్జీ సంస్థ నిర్వహిస్తోంది. రస్ లఫాన్ ప్రపంచంలో అతిపెద్ద పారిశ్రామిక నగరాల్లో ఒకటి కూడా. ఇరాన్‌కు చెందిన సౌత్‌పార్స్, ఈ రస్ లఫాన్ ఒకే గ్యాస్ ఫీల్డ్‌లో ఉన్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో ఉత్తరం వైపు ఉన్న క్షేత్రాన్ని రస్ లఫాన్ అని పిలుస్తారు. ఇది ఖతార్‌కు చెందినది. దక్షిణం వైపు ఉన్న క్షేత్రాన్ని సౌత్‌పార్స్ అని పిలుస్తారు. ఇది ఇరాన్‌కు చెందినది. ఇక్కడ 1970ల్లో గ్యాస్ నిక్షేపాలను కనుగొన్నారు. దీనిని ఇరుదేశాలు పంచుకుంటున్నాయి. రస్ లఫాన్ పేరుతో ఖతార్ 20 ఏళ్లలోనే అతిపెద్ద పారిశ్రామిక నగరాన్ని అభివృద్ధి చేసింది. ఇక్కడి నుంచి ఎల్ఎన్‌జీ 30 దేశాలకు ఎగుమతి అవుతోంది. భారత్ కూడా తన అవసరాల్లో ఎక్కువ భాగం ఎల్ఎన్‌జీని ఇక్కడి నుంచే దిగుమతి చేసుకుంటోంది. ఇక్కడ ముడి గ్యాస్‌ను ప్రాసెస్ చేసి, ఏటా 77 మిలియన్ టన్నుల ఎల్ఎన్‌జీని ఎగుమతి చేస్తున్నారు. దీనిపై ఇరాన్ దాడి చేయటంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ఈ క్షేత్రం తీవ్రంగా దెబ్బతిన్నదని, ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేశామని ఖతార్ ప్రకటించింది.

**2. సౌత్‌పార్స్**

ఇది ఇరాన్‌కు అత్యంత కీలక గ్యాస్ క్షేత్రం. దీనిపై ఇజ్రాయెల్ బుధవారం దాడులు చేయటంతో మంటల్లో చిక్కుకుంది. దీంతో ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఇక్కడ ఇరాన్ రోజుకు 730 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను వెలికితీస్తోంది. అయితే, అంతర్జాతీయ ఆంక్షల కారణంగా అందులో 70 శాతాన్ని ఆ దేశమే వాడుకుంటోంది.

**3. ఖార్గ్ ద్వీపం**

ఇరాన్‌కు చెందిన దాదాపు 90 శాతం ముడి చమురు ఈ ద్వీపం నుంచే ఇతర దేశాలకు ఎగుమతి అవుతోంది. ఈ ద్వీపంపై ఇజ్రాయెల్, అమెరికా కొద్దిరోజుల క్రితం వైమానిక దాడులు చేశాయి.

**4. రువాయిస్ రిఫైనరీ**

అబుదాబీ సమీపంలో ఉన్న ఈ చమురు శుద్ధి కేంద్రంపై ఇరాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. దీంతో ఇక్కడ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపేశారు.

**5. రస్ తనూరా, సామ్‌రెఫ్ రిఫైనరీలు**

సౌదీ అరేబియాకు చెందిన ఈ రిఫైనరీపై ఇరాన్ తాజాగా డ్రోన్ దాడులకు పాల్పడింది. దీంతో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపేశారు. సామ్‌రెఫ్ పశ్చిమాసియాలో అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటి. ఎర్రసముద్రం ఒడ్డున యాన్‌బు పోర్టు వద్ద ఇది ఉంది. దాడిలో రిఫైనరీకి వాటిల్లిన ప్రమాదాన్ని అంచనా వేస్తున్నామని సౌదీ ప్రభుత్వం ప్రకటించింది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయటంతో సౌదీ అరేబియా తన ముడి చమురును మొత్తం పైపుల ద్వారా యాన్‌బు పోర్టుకు తరలిస్తోంది. తాజాగా దానిపై కూడా దాడి జరగటంతో ఆందోళన నెలకొంది.

**6. కువైట్ మినా రిఫైనరీలు**

తమ మినా అబ్దుల్లా చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్ దాడి జరిగిందని కువైట్ గురువారం ప్రకటించింది. దానికి సమీపంలోనే ఉన్న మినా అల్ అహ్మదీ రిఫైనరీపై కూడా ఇటీవల దాడి జరిగింది. డ్రోన్ దాడిలో రిఫైనరీల్లో భారీగా మంటలు చెలరేగాయి. మినా అబ్దుల్లా రిఫైనరీలో రోజుకు 7,30,000 బ్యారెళ్ల పెట్రోలియం ఉత్పత్తులను తయారుచేస్తారు. అబుదాబీలోని హబ్‌షాన్, బాబ్ రిఫైనరీలను కూడా మూసివేసినట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది.

### ఇరాన్‌ను పూర్తిగా నాశనం చేస్తాం: ట్రంప్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌ను మరోసారి తీవ్రంగా హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధిని తెరవకుంటే ఇరాన్‌ను పూర్తిగా నాశనం చేస్తామని, ఇందుకు ఆ మార్గంపై ఆధారపడిన దేశాల సహకారం కూడా తమకు అవసరం లేదని గురువారం ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ఖతార్‌పై దాడులు ఆపకుంటే సౌత్‌పార్స్ గ్యాస్ క్షేత్రాన్ని పూర్తిగా పేల్చివేస్తామని హెచ్చరించారు. ఈ గ్యాస్ ఫీల్డ్‌పై బుధవారం ఇజ్రాయెల్ దాడి చేసిన విషయం తనకు తెలియదని పేర్కొన్నారు. కాగా, ఇరాన్‌పై ఎన్నడూ చూడనంత తీవ్రంగా దాడి చేస్తామని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేథ్ హెచ్చరించారు.



## పంచాంగల పంపిణీ...

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 19.

ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం జగిత్యాల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం లో శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించి వేద పండితులకు పంచాంగల పంపిణీ నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, నంబి మధు స్వామి, నంబి చిన్ను స్వామి, వాసుదేవ, కస్తూరి శ్రీనివాస్, రేపల్లె హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మాజీమంత్రి గృహంలో పంచాంగ శ్రవణం

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 19.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి నివాసంలో గురువారం బ్రహ్మశ్రీ పాలేపు చంద్రశేఖర్ శర్మ చే పంచాంగ శ్రవణము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కుటుంబ సమేతంగా పాత్రులు అయ్యారు వారితో పాటు కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ సీనియర్ నాయకులు వివిధ మండల నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు...

## ఆంజనేయ స్వామి ఆలయంలో ఉగాది వేడుకలు

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 19.



జగిత్యాల అర్బన్ మండలం గోపాల్ రావు పేట గ్రామంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ నిర్మించిన శివ పంచాయతన సహిత ఆంజనేయ స్వామి ఆలయం లో ఉగాది పండుగ సందర్భంగా పంచగా శ్రవణం చేసిన శ్రీ నంబి వేణుగోపాలచార్యులు,

అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి వితరణ గావించారు. విష శర్మ మరియు నంబి వాసుదేవా చార్యులు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ తిప్పనపేట సర్పంచ్ దావ తిరుపతి మెట్పెల్లి మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి గ్రామస్థులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## బలహీనతలను అధిగమించి విజయం వైపు అడుగులు వేయాలి..

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 19.

ఎస్ కె ఎన్ ఆర్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు..

గురువారం తెలుగు సంవత్సరాది పరాభవ నామ సంవత్సరంలో మన లోని బలహీనతలను అధిగమించి విజయం వైపు అడుగులు వేయాలని వాకర్స్ ఆకాక్షించారు.. ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం ఎస్ కె ఎన్ ఆర్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు..వక్తలు ఉగాది పండుగ విశిష్టతను వివరిస్తూ కొత్త ఆశలతో జీవించాలని, నేటి కాలంలో ఉమ్మడి కుటుంబ ఆవశ్యకతను , అన్యోనాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. సుమారు 200 మంది పాల్గొన్న వాకర్ లు కొత్త సంవత్సరంలో ఇంకా ఆరోగ్యం వైపు అడుగులు వేస్తూ నూతన ఉత్తేజంతో జీవనం కొనసాగిస్తామని ఉద్ఘాటించారు.. అనంతరం ఉగాది పచ్చడి ఆరగించి, బూరెలు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరిగేల అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్, వాకర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గుండా సురేష్, సాగి శ్రీధర్ రావు, ఎర్ర నర్సయ్య, అంబారీ శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ లు రాజేష్, ధర్మరాజు, గంగాధర్, శంకర్, భూమయ్య, చల్ల లక్ష్మారెడ్డి, పురుషోత్తం రెడ్డి , బైరం హరికిరణ్, శ్రీధర్ రావు, పరంధాములు, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు..

## గ్యాస్ క్షేత్రాలపై దాడులు తీవ్ర ఆందోళనకరం

పశ్చిమాసియాలోని గ్యాస్ కేంద్రాలపై తాజా దాడులు కొత్త ఆందోళనలను రేకెత్తించాయని భారత్ పేర్కొన్నది. అలాంటి దాడులు నిలిపేయాలని గురువార ం యుద్ధం చేస్తున్న దేశాలకు పిలుపునిచ్చింది. ఇంధన వ్యవస్థలతో సహా పౌర మౌలిక సదుపాయాలపై దాడులు చేయొద్దని భారత్ గతంలోనే పిలుపునిచ్చిందని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు, శాంతిని, స్థిరత్వాన్ని నెలకొల్పేం దుకు తాను ముగ్గురు దేశాధినేతలతో చర్చించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ గురువారం తెలిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిఖ్, మలేసియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో మాట్లాడినట్టు ఆయన చెప్పారు.

# కళ్ల దానం చేసి ఇద్దరికి వెలుగు నింపిన లింగంపల్లి వర్షిత





(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 19


మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన లింగంపల్లి వర్షిత మరణానంతరం ఆమె కళ్లను దానం చేయడం ద్వారా మరో ఇద్దరికి వెలుగు నింపారు. వర్షిత తల్లిదండ్రులు లింగంపల్లి శ్రీనివాస్, లావణ్య తమ కుమార్తె కళ్లను హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్, 6వ వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి వర్షిత ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి బాధలో భాగస్వామ్యం అవుతూ, తీసుకున్న ఈ గొప్ప నిర్ణయాన్ని అభినందించారు. ఇలాంటి మహోన్నత నిర్ణయాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, మరింత మంది కళ్ల దానం చేయడానికి ముందుకు రావాలని వారు కోరారు. వర్షిత కుటుంబం చూపిన మానవతా విలువలు అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



## పంచాంగ శ్రవణం... శుభ కరం

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 19.

జగిత్యాల వెలమ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో గురువారం ఉగాది పండుగ సందర్భంగా బ్రహ్మశ్రీ తీగుళ్ళ విశ్వనాథ శర్మ శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి,ఉగాది పచ్చడి స్వీకరించి ,ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడాలని, పాడిపంటలతో రాష్ట్రం అంతా సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండి ,తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.మన ధర్మాన్ని మనం కాపాడుకుంటూ ఇతర మతాలను గౌరవించాలి అన్నారు. అనంతరం వెలమ సంక్షేమ సంఘం ఆద్వర్యం లో నూతనంగా ఎన్నికైన వెలమ కౌన్సిలర్ సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాగర్ రావు, పురుషోత్తం రావు, ప్రశాంత్ రావు కార్యవర్గసభ్యులు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కు ఉగాది శుభాకాంక్షల వెల్లువ...

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 19.



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిసి శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర ఉగాది పండుగ శు భాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య గారు,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్ విరబత్తినిశ్రీనివాస్ జగిత్యాల పట్టణ నాయకులు తదితరులు.

# చిన ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు,,





సిద్దిపేట మర్చి 19 (ప్రజా తీర్పు )

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో ఏర్పాటు చేసిన ఆయిల్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు కార్యక్రమాన్నిరాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యానవన, పట్టుపరిశ్రమ, మత్స్య, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత ఢ జౌళి శాఖలతో పాటు వివిధ వ్యవసాయ ఉత్పత్తుల సంస్థలు, విజయ డైరీ, వ్యవసాయ యాంత్రికరణ సంస్థలస్టాళ్లను ప్రారంభించి పరిశీలించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్వయంగా ఆయిల్ పామ్ సాగు చేసి మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. మొదటి రెండు సంవత్సరాల్లో అంతర్ పంటల సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఫామ్ ఆయిల్ పంట సాగు ను పరిశీలించడానికి సంస్థలు, సాంకేతిక మిషనరీ వస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం నుండి రైతులకు 4200 సబ్సిడీ అందించడం జరుగుతుందని, ఆయిల్ ఫెడ్ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆయిల్ దిగుమతి చేసుకునే అవకాశం లేకుండా పంటను సాగు చేయాలని సూచించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం కొరకు స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్, గడ్డం వెంకటస్వామి కన్నకలలు కళ్ళ ముందు ఎలా నిజమయ్యాయో అదేవిధంగా తుమ్మల నాగేశ్వరరావు ఫార్మాయిల్ కంపెనీ కలలు నిజమయ్యాయని అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే నుండి 3 వెల ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగు చేయించడం జరిగిందని, పంట సాగు చేసే 4 సంవత్సరాలు రైతులను ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. ప్రతి రైతు పంటను సాగు చేసే అవకాశం ఉందని, రైతులు సాగు భూమి ఎంతుంటుందో దానిలో ఆయిల్ఫార్మ్ పంటను సాగు చేయాలని సూచించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణ రైతాంగానికి ఆయిల్ పామ్ పంట కీలక ఆదాయ వనరుగా మారిందన్నారు. అకాల వర్షాలు, కోతులబెడద, దొంగల భయం లేకుండా ఆయిల్ పామ్ భరోసానిస్తోందని, ఎకరానికి రూ.51 వేల వరకు సబ్సిడీ అందిస్తున్న ఏకైక పంట ఇదేనని పేర్కొన్నారు. ఆయిల్ పామ్తో పాటు అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చని, మొదటి మూడు సంవత్సరాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా, రాబోయే మూడేళ్లలో మరింత విస్తరణకు కృషి చేస్తున్నామని చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా, నర్మెట్ట ఆయిల్ ఫ్యాక్టరీ చరిత్రాత్మక ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని, ఇక్కడ బయట నుంచి విద్యుత్ తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా ఇక్కడే 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, అవసరమైతే ప్రభుత్వానికి సరఫరా చేయగలమన్నారు. సిద్దిపేటలో రిఫైనరీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో పంట మార్పిడి అవసరమని, రైతులు ఆదాయపరంగా బలపడే పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కీలకమని. ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తోందని, రుణమాఫీ వంటి పథకాల ద్వారా రైతులకు మద్దతు అందిస్తోందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటను అధికంగా ప్రోత్సహిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ కురియన్ అని అన్నారు. 150 స్టాళ్లతో నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 22 న ముఖ్యమంత్రి రానున్నారని తెలిపారు. ఈ ఫ్యాక్టరి ద్వారా గంటకు 120 టన్నులను క్రషింగ్ చేసే సామర్థ్యం ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్నాయని, దేశానికి వెన్నముకైన రైతు ఆయిల్ పామ్‌తో పాటు ఇతర పంట సాగుపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సిద్దిపేట కన్నా ఎక్కువ హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సంక్షేమానికి అందరూ కృషి చేస్తున్నారని తెలిపారు. పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్లపాటు ప్రతి సంవత్సరం ఎకరానికి రూ.4200 ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఈ పంట రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని, దుబ్బాక నియోజకవర్గంలో మొదటి ఆయిల్ ఫామ్ పంటను వేసింది తానేనని పేర్కొన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తి అయిన తరువాత ఈ ప్రాంతంలో తేమ శాతం పెరిగి ఆయిల్ పామ్ సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో పంచుకున్నది భాగ్యలక్ష్మి 2021 జూన్ 5న మొదటి మొక్కలు నాటినట్లు గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లాలో 50 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంటలు పండించాలనేది తన కోరిక అని, ప్రభుత్వం మారిన ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపకుండా పూర్తి చేసేందుకు కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు అని, ఖమ్మం రైతుల లాగే సిద్దిపేట రైతులు కూడా అభివృద్ధి చెందేలా రైతులందరూ ఆయిల్ ఫామ్ పంటలు వేసుకోవాలని అన్నారు. ఈ పరిశ్రమను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతు భాగ్యలక్ష్మి తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం అతిథులు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో తిరిగి ఆల్వా ఫ్యాక్టరీ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీలు దేశపతి శ్రీనివాస్, వంటేరు యాదవ రెడ్డి, ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్రమోహన్, జిల్లా కలెక్టర్ కె. హేమావతి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి సరూపారాణి, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, అధిక సంఖ్యలో రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్.వి ఫౌండేషన్ చలివేంద్రాలు ప్రారంభోత్సవం






- వేసవి తాపంలో ప్రజలకు ప్రతిరోజు సురక్షితమైన చల్లని మంచినీరు.
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్.

**పీర్జాదిగూడ, మార్చి 19 (ప్రజాతీర్పు)**

"మానవసేవే మాధవ సేవ"గా భావించి, అందరూ బాగుండాలి అందులో నేనుండాలి..అనే దృఢ సంకల్పంతో ఎదుటివారి కష్టాలను తన కష్టాలుగా భావించి, వారి ఆనందంలో తన ఆనందాన్ని వెతుక్కునేవారు నేటి సమాజంలో చాలా అరుదుగా ఉంటారు. ఒక వైపు రాజకీయాల్లో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా,మరోవైపు "ఆర్.వి ఫౌండేషన్"ను స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తుంగతుర్తి రవి ప్రజలకు మండువేసవిలో చల్లని మంచినీరు అందించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఉగాది పర్వదిన సందర్భంగా ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, పాల్గొని చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది పచ్చడి, మంచినీరు పంపిణీ చేసి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తుంగతుర్తి రవి చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో ఆర్.వి ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందాలని పలువురు ముఖ్య అతిథులు ఆకాంక్షించారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజలకు వాహనదారులకు మంచినీరు అందించి వారి దాహాన్ని తీర్చాలని సంకల్పంతో గత 10 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉగాది రోజు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, ఈసారి ప్రజల మధ్య ఎక్కువగా ఉండే 9 ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, నిరంతరం సురక్షితమైన చల్లని మంచినీరు ప్రజలకు అందుబాటులో ఉంటుందని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తుంగతుర్తి రవి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తన ఆహ్వానం మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ నేతలకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్,బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజి డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, సుభాష్ నాయక్, బుచ్చి యాదవ్, అనంత రెడ్డి, పప్పుల అంజిరెడ్డి,కావడపు రాంరెడ్డి జలేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,కవిడ కుమార్, భాస్కర్,రంజిత్ కుమార్ రెడ్డి,ముదిగొండ రమేష్,మోహన్ కుమార్,పవన్ గౌడ్, యసారం నాగేష్,మణిరం నాయక్,సోమయ్య, సింగం లక్ష్మణ్,మహ్మద్ మజర్,బర్ల నాగరాజు,వేణుగోపాల్ రెడ్డి,ఆసర్ల బీరప్ప,అమర్నాథ్,రవి యాదవ్,శరత్ గౌడ్, కపిల్,కొల్తూరు సాయి, ఉమేష్ రెడ్డి,సాయి రెడ్డి,పఠాన్, సుదీర్, నాగరాజు, శ్రీకాంత్ పటేల్, విక్రమ్ గౌడ్, శ్రవణ్, మహిళా నాయకులు వరలక్ష్మి,ఎన్, ఎన్, కే దుర్గ, అంజమ్మ, పరమేశ్వరి, మరియు మాజీ కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జ్ లు యువకులు, వివిధ కాలనీల ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## మొట్టమొదటిసారిగా నందు పల్లి గ్రామంలో పంచాంగం సర్పంచ్ దేశపాగ నరసింహ

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్)... మార్చి.19**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ ఆధ్వర్యంలో.. వేద పండితుల తో గ్రామంలో నూతన సంవత్సర ఉగాది పంచాంగం ప్రారంభించడం జరిగిందని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు.. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగాది వేడుకలు గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది.



## నెన్నెల గ్రామంలో గంగా పుత్రుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించబడినాయి

**(దండే భూమన్న, ప్రజాతీర్పు మంచిర్యాల) మార్చి 19**

నెన్నెల గ్రామ "గంగాపుత్రులు" డప్పు చప్పుళ్లతో, ఏటలతో ఉత్సాహంగా పాల్గొని తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ కోరికలు తీర్చుకోవాలని ప్రార్థించారు. తల్లి దీవెనలతో గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో, చల్లగా ఉండాలని కోరుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని భక్తుల రద్దీతో కళకళలాడింది. ఎల్లమ్మ తల్లి బోనాల్లో పాల్గొన్న గొల్లపల్లి మాజీ ఎంపిటిసి "బొమ్మెన హరీష్ గౌడ్", భక్తులతో కలిసి తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాపుత్ర కుల పెద్దలు,ఇందారాపు బక్కయ్య,ఎల్లెల శ్రీనివాస్, ఇందారవు రాజయ్య,రామడుగు పోశయ్య, మేడి సంతోష్ , నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కంపేల రాజశేఖర్ , వార్డు సభ్యులు కంపేల సవిత , గట్టు సంతోష్ గౌడ్ , యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అందరూ సంతోషంగా ఉండాలి .. మాజీ సర్పంచ్ కావలి దశరథ

- పెద్దపులి నాగారం గ్రామంలో హనుమాన్ దేవాలయంలో పంచాంగం లో పాల్గొన్న గ్రామ ప్రజలు

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్)...మార్చి.19**

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం హనుమాన్ దేవాలయం లో.. మాజీ సర్పంచ్ కావలి దశరథ మాట్లాడుతూ.... ప్రజలందరికీ శ్రీ పరభావనామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం గ్రామ ప్రజలతో ఈ సంవత్సరం శ్రీరామనవమి కళ్యాణ వేడుక జరుపుతున్నట్టుగా గ్రామస్తులకు తెలియజేస్తూ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు సభ్యులు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు ప్రతి ఒక్కరు ఈ యొక్క శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకకు పెద్ద ఎత్తున రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.. అనంతరం కుండే కుమార్ మాట్లాడుతూ... ఉమ్మడి గ్రామంగా ఉన్నప్పుడు మాజీ సర్పంచ్ రాములు నాయక్ హనుమాన్ దేవాలయాన్ని నిర్మించి పదవి కాలం అయిపోయిన వెంటనే గుడి పనులు ఆగిపోవడం జరిగిందన్నారు అనంతరం కుండే వెంకటేష్ గ్రామ సర్పంచిగా ఉన్నప్పుడు హనుమాన్ దేవాలయాన్ని పూర్తిగా నిర్మించి మొట్టమొదటిసారిగా శ్రీ సీతారాముల కళ్యాణం ప్రారంభించడం జరిగింది.



## ప్రజలంతా ఐకమత్యంగా ఉండాలి: కేఎల్ఆర్

- కొత్త క్యాలెండర్ ఆవిష్కరించిన కిచ్చెన్న
- అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధికి సీఎం రేవంత్ గారు కృషి

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు )...019**

నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా కొత్త క్యాలెండర్ ను ఆవిష్కరించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... శ్రీ పరాభవ నామ సంవత్సరం తెలుగు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, కోరుకున్న పనులు, లక్ష్యాలు పూర్తి కావాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. పుష్కలంగా వానలు పడి రైతులకు మేలు జరగాలని కోరుకున్నారు. యువతకు, నిరుద్యోగులకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఈ ఏడాది కలిసి రావాలని లక్ష్మారెడ్డి ఆశించారు. భగవంతుడి ఆశీస్సులు మన అందరిపై, విద్యార్థులు, ఆడపడుచులపై ఉండాలన్నారు. రాశిఫలాలు, వాతావరణం, ప్రకృతి అన్ని మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరికి అనుకూలించాలని కిచ్చెన్న ప్రార్థించారు.వ్యక్తుల మధ్య ఈర్ష్య, ద్వేషాలు లేకుండా, ఐకమత్యంగా, పాజిటివ్ దృక్పథంతో ఉండాలని ఉగాది పండుగ శుభాకాంక్షలు మరోసారి కేఎల్ఆర్




## ఇందారం ముస్లిం సోదరి సోదరి మణులకు రంజాన్ తోఫా అందచేసిన మంత్రి వేవేక్ వెంకటస్వామి

**(దండే భూమన్న, ప్రజాతీర్పు మంచిర్యాల) మార్చి 19**

జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ముస్లిం సోదరి,సోదరీమణులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి రంజాన్ తోఫాను పంపిణీ చేసిన కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.మసీదు ప్రాంగణంలో వాటర్ షెడ్డును ప్రారంభించిన మంత్రి. ముస్లిం సోదరి సోదరీమణులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి. వివేక్ సార్ కామెంట్స్...ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇందారం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా. అధికారం లేకపోయినా ఇందారం గ్రామంలో 36 బోర్ వెల్స్ విశాఖ చారిటబుల్ నుంచి వేయించాను. చెన్నూరు నియోజకవర్గంలో ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తున్నాం. ముస్లింల కోసం చెన్నూరులో 50 లక్షల నిధులతో షాదీఖానా నిర్మిస్తున్నాం. ఇందారంలో కూడా కనిపించేందుకు కృషి చేస్తా. బోర్వెల్ కావాలని అడిగారు బోర్ కూడా మంజూరు చేస్తాం. జైపూర్ లో అతి త్వరలో 3ఐ800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ప్రారంభించబోతున్నాం. దీంతో మన ప్రాంత యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. =ఖ-5 లో కొత్త మైన్ ఓపెన్ కాస్ట్ రాబోతుంది. చెన్నూరులో ాూజ సెంటర్ ను నిర్మించుకుంటున్నాం.. యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలి. మంచి స్కిల్స్ ఉంటే ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. 250 కోట్లతో సోమనపల్లిలో నిమిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభించుకున్నాం. విద్యార్థులందరూ మంచిగా చదువుకోవాలి... తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి.

## వేములవాడ లో ఘనంగా ఇఫ్తార్ పార్టీ

**పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) మార్చ్ 19:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరపున వేములవాడ లో ఘనంగా ఇఫ్తార్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో వేములవాడ మున్సిపల్ పరిధిలోని దాదాపుగా 9 మసీదు లకు సంబందించిన పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు. ఆనందోత్సాహాల మధ్య ఇఫ్తార్ పార్టీ కొనసాగింది. ఈ కార్యక్రమం లో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు, వైసీ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కామేటి చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, 7వ వార్డు కౌ న్సిలర్ ఏలా శ్రీనివాస్, ల తో పాటు పెద్ద ఎత్తున మున్సిపల్ కౌన్సిలర్ లు, రెవిన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఇతర శాఖ లకు చెందిన అధికారులు, ఇఫ్తార్ పార్టీకి బాధ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ సాబీర్, అబ్దుల్ రజాక్, మార్కెట్ కామేటి డైరెక్టర్ షేక్ సాబీర్, బాబున్, పాత్రికేయులు పాష సయ్యద్, సయ్యద్ రసూల్, సయ్యద్ అలీ, ఖాజ నాయిమోద్దీన్, తహర్ పాష, లాయక్ పాష, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే సంస్కృతిని అందరూ ఆచరించాలి! మంచిర్యాలలో పూలే ఉగాది వేడుకలు

**(దండే భూమన్న, ప్రజాతీర్పు మంచిర్యాల) మార్చి 19**




మహాత్మా పూలే అందించిన బహుజన సంస్కృతిని బీసీ, ఎస్సీ, ఎస్టీ, బహుజన వర్గాల ప్రజలందరూ ఆచరించాలని వక్తలు పిలుపునిచ్చారు. గురువారం రోజున మంచిర్యాల పట్టణంలోని పూలే భవన్ లో జరిగిన "పూలే ఉగాది సంబరాల" లో వివిధ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహాత్మ పూలే చిత్రపటం ముందు అంజలి ఘటించారు. బహుజన వర్గాల శ్రమతోనే ప్రపంచం నడుస్తుందని.. మనువాదులు ప్రవచించే మంత్రాలు, పంచాంగాలతో కాదన్న సత్యాన్ని నేటి ప్రజలు గుర్తించాలని వారు పిలుపునిచ్చారు. ప్రకృతిలో జరిగే మార్పులకు సూచనగా ఉగాది పండుగను స్వీకరించి బహుజన సంస్కృతి లో పండుగ జరుపుకోవాలని వారు కోరారు. ఆధిపత్య వర్గాల సంస్కృతిని కూలదోసి పూలే అంబేద్కర్లు చూపిన బాటలో శ్రామిక వర్గ సంస్కృతిని నిలబెట్టాలని వారు కోరారు. భవిష్యత్తులో జరగబోయేది ఎవరు చెప్పలేరని.. పంచాంగం పేరుతో మూఢాచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని వారు కోరారు. గ్రహాలు, నక్షత్ర ఫలాలు అనే తప్పుడు మాటలని నమ్మకుండా.. కష్టపడి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్న సత్యాన్ని అందరూ గుర్తించాలని వారు తెలిపారు. బహుజన వర్గాలే సమస్త సంపద సృష్టికర్తలని.. వారు ఆత్మాభిమానాన్ని సంతరించుకుని మనువాదుల ముందు మోకరిల్లడం మానుకోవాలని పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో ఆధిపత్య కుల దురహంకారులు చేసిన దాడిలో పాపను కోల్పోయిన బహుజన కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు దేవి పోచయ్య, జన విజ్ఞాన వేదిక నాయకులు ఎడ్ల కిష్టయ్య, మానవ వికాస వేదిక నాయకులు పత్తి సత్తయ్య, దళిత ఫోరమ్ నాయకులు యుగంధర్ సాయి, సామాజిక ఉద్యమకారులు వేముల అశోక్, అన్నం రమేష్, వేముల కిరణ్, షబ్బీర్ పాషా, తాడూరి పోచన్న, బుస్సా యాదగిరి, గౌరయ్య, చలమల్ల అంజయ్య, పాదం సుధాకర్, శ్రీరాముల వెంకటేష్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఏ ద్రాక్ష మంచిది?

ద్రాక్ష పండ్ల సీజన్ నడుస్తున్నది. వీటిని ఎంతో ఇష్టంగా తింటాం. మన దగ్గర ఆకుపచ్చ, నల్ల రెండు రకాల ద్రాక్షలు కనిపిస్తాయి. చూడటానికి ఒకేలా ఉన్నా రెండిటి రుచి వేరుగా ఉంటుంది. వీటి గుణగణాలను తెలుసుకుందాం.



### నల్ల ద్రాక్ష

వీటిలో యాంటి ఆక్సిడెంట్లు పుష్కలం. ముఖ్యంగా రెస్వెరట్రాల్ అనే యాంటి ఆక్సిడెంట్‌కు ఇవి గనులు. ఇది యాంటి ఇన్‌ఫ్లమేటరీ, క్యాన్సర్ వ్యతిరేక ప్రభావాలను కలిగి ఉంటుంది. నల్ల ద్రాక్షలో ఫైబర్, విటమిన్ సి, కె ఎక్కువగా ఉంటాయి. సహజ చక్కెర అయిన ఫ్రక్టోజ్ కూడా ఉంటుంది. వీటిలో పుష్కలంగా ఉండే యాంటి ఆక్సిడెంట్లు మన శరీర కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. డయాబెటిస్, అల్జీమర్స్, గుండెజబ్బులు, పార్కిన్సన్ తదితర వ్యాధుల ముప్పును తగ్గిస్తాయి. గుండె, మెదడుకు రక్షణగా ఒక పొరను రెస్వెరట్రాల్ ఏర్పరుస్తుంది. నల్ల, ఎర్ర ద్రాక్ష తొక్కలో ఉండే రెస్వెరట్రాల్‌కు వయసు మీద పడటాన్ని తగ్గించే లక్షణాలు ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

### ఆకుపచ్చ ద్రాక్ష

వీటిలో విటమిన్ సి, కె, పొటాషియం, ఫైబర్ పుష్కలం. యాంటి ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. వీటిలోనూ యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి క్యాన్సర్ లక్షణాలు ఉంటాయి. ఆకుపచ్చ ద్రాక్షలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్ అనే కార్బొహైడ్రేట్లు శరీరానికి శక్తిని ఇస్తాయి. తొక్కలో ఉండే రెస్వెరట్రాల్ శరీర జీవక్రియలను మెరుగుపరుస్తుంది. ఓ అధ్యయనం ప్రకారం ఆకుపచ్చ ద్రాక్షలు బరువును ఆరోగ్యకరంగా ఉంచడంలో దోహదపడతాయి. అధిక రక్తపోటు నిర్వహణలోనూ సమర్థంగా పనిచేస్తాయని నిపుణుల మాట. ద్రాక్షలు నల్లవైనా, ఆకుపచ్చవైనా రెండూ విటమిన్లు, మినరల్స్, ఇతర పోషకాలకు గనులే. ఆరోగ్య ప్రదాయినులే. మీ అవసరాలను బట్టి ఎంచుకోవచ్చు.

## ఈ ఆహారాలను రోజూ తినాల్సిందే.. ఎందుకో తెలుసా..?



పండ్లు, కూరగాయలు, గింజలు, పప్పు దినుసులు, కంద మూలాలు, సుగంధ ద్రవ్యాలను మానవుడికి ప్రకృతి అందించిన వరంగా చెప్పవచ్చు. ఆయా సీజన్లలో పండే పండ్లను తినడం చాలా మందికి అలవాటు. పూర్వకాలంగా మనం ఇలాగే ఆహారాలను తింటున్నాం. అన్నంతో కూడా ప్రకృతి సిద్ధమైన పండ్లు, కూరగాయలు, ఇతర తృణ ధాన్యాలను మనం ఆహారంగా తింటుంటాం. వీటిని ఆహారంగా తీసుకుంటే శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. ఇదే అసలు ఉత్తమమైన జీవనవిధానమని కూడా ప్రకృతి వైద్యులు చెబుతుంటారు. ఆహారం జీవం ఉన్న ప్రతి జీవికి అత్యవసరమైంది. పిండి పదార్థాలు, ప్రోటీన్లు, కొవ్వులు, మినరల్స్, ఫైబర్ వంటివి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఈ పోషకాలను కలిగిన ఆహారాలను రక్షణ కవచాలుగా నిలిచే ఆహారాలని చెప్పవచ్చు శరీరంలో రోగ నిరోధక శక్తి ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్రతి సీజన్ మారే సమయంలోనూ మనకు అనేక వ్యాధులు వస్తుంటాయి. అలాగే కలుషిత ఆహారం తిన్నా, నీళ్లను తాగినా కూడా వ్యాధులు వస్తుంటాయి. తరచూ మనకు దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యలు వస్తుంటాయి. కొందరికి అలర్జీలు కూడా ఉంటాయి. వీటన్నింటి నుంచి బయట పడాలంటే మన ఇమ్యూనిటీ పవర్ ఎక్కువగా ఉండాలి. అందుకు కొన్ని ఆహారాలు తోడ్పడుతాయి. విటమిన్ సి ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరం వైరస్, బ్యాక్టీరియాలకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు రాకుండా చూస్తుంది. టమాటా, ఆలుగడ్డలు, నారింజ, నిమ్మ, కివి, పైనాపిల్, ద్రాక్ష పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. శరీరం కోల్పోయిన యాంటీ బాడీ కణాలను తిరిగి పునర్నిర్మితం చేయడంలో జింక్ దోహద పడుతుంది.

## బెండకాయల నీళ్లను ఇలా తయారు చేసి తాగండి.. అధిక బరువు మంచులా కరిగిపోతుంది..!



షుగర్ లెవల్స్‌ను తగ్గించడంలోనూ బెండకాయలు అద్భుతంగా పనిచేస్తాయి. డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. బెండకాయలను తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. 100 గ్రాముల బెండకాయలను తింటే సుమారుగా 33 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారు తప్పనిసరిగా బెండకాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. బెండకాయల్లో సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనను కలగజేస్తుంది. ఆకలి త్వరగా అనిపించదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బెండకాయల నీళ్లను తాగడం వల్ల అందులో ఉండే జిగురు వంటి పదార్థం మన పొట్టలో కడుపు నిండిన భావనను కలగజేస్తుంది. దీంతో ఆకలిగా అనిపించదు. ఇతర ఆహార పదార్థాలను తినము. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది. బెండకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి మెటబాలిజంను మెరుగు పరుస్తాయి.

## క్యాన్సర్ ఉన్నవారికి వరం.. ఈ పొడి.. ఇంకా ఎన్నో లాభాలు..!



ఈ మధ్య కాలంలో చాలా మంది హెర్బల్ ఉత్పత్తులను ఎక్కువగా వాడుతున్నారు. చాలా చోట్ల మనకు స్పిరులినా అనే పదం వినిపిస్తోంది. అయితే ఇంతకీ స్పిరులినా అంటే ఏమిటి..? దీన్ని తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి..? అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. స్పిరులినాను ఆకుపచ్చని ఆహారంగా చెబుతారు. సముద్ర గర్భంలో పెరిగే ఒక రకమైన నాచునే స్పిరులినా అంటారు. దీన్ని సేకరించి ఎండ బెట్టి పొడి చేసి విక్రయిస్తారు. లేదా ట్యాబ్లెట్ల రూపంలోనూ మనకు స్పిరులినా అందుబాటులో ఉంది. డాక్టర్ సలహా మేరకు స్పిరులినాను తీసుకోవచ్చు. స్పిరులినా మనకు అనేక లాభాలను అందిస్తుంది. ఆఫ్రికాలో స్పిరులినాను ఆహారంగా కూడా తీసుకుంటారు.

### ఐరన్ వృద్ధికి..

స్పిరులినాలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల రక్తహీనతతో బాధపడుతున్నవారికి స్పిరులినా ఎంతో మేలు చేస్తుంది. రోజుకు 1 నుంచి 2 గ్రాముల మేర స్పిరులినా పొడిని తీసుకుంటే ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. మనం తినే ఆహారం నుంచి ఐరన్‌ను శోషించుకోవడం కష్టంగా ఉంటే స్పిరులినాను వాడవచ్చు. పాలకూర కన్నా మనకు అధిక ఐరన్ స్పిరులినాలో లభిస్తుంది. అలాగే స్పిరులినాలో బీటా కెరోటిన్ కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. 1 గ్రాము స్పిరులినాను తీసుకుంటే 2 మిల్లీగ్రాముల విటమిన్ ఎను పొందవచ్చు. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. కంటి సమస్యలు తగ్గుతాయి.

### క్యాన్సర్ ఉన్నవారికి..

స్పిరులినాను తీసుకోవడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. స్పిరులినాను తీసుకుంటే హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. అలసట, నీరసం నుంచి ఉపశమనం లభిస్తుంది. క్యాన్సర్ కారణంగా కీమో థెరపీ చేయించుకునేవారు దీన్ని వాడితే తెల్ల రక్త కణాల సంఖ్య పెరుగుతుంది. క్యాన్సర్ ఉన్నవారికి స్పిరులినా ఎంతో మేలు చేస్తుంది. ఇది కొలెస్ట్రాల్ లెవల్స్‌ను సైతం తగ్గించగలదు. నాడీ మండల సమస్యలు ఉన్నవారు స్పిరులినాను తీసుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయి. స్పిరులినా లివర్ ఆరోగ్యాన్ని సైతం మెరుగు పరుస్తుంది. లివర్ శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

### గర్భిణీలకు..

కొందరు పోషకాహార నిపుణులు గర్భిణీలకు కూడా స్పిరులినాను వాడమని చెబుతుంటారు. దీని వల్ల శిశువుకు కావల్సిన విటమిన్ ఎ లభిస్తుంది. పిండం ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పుట్టుకతో లోపాలు రాకుండా అడ్డుకోవచ్చు. బాలింతలు స్పిరులినాను తీసుకుంటే పాలు బాగా పడతాయి. స్పిరులినాలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. అందుకనే స్పిరులినాను సౌందర్య సాధన ఉత్పత్తుల్లోనూ ఉపయోగిస్తున్నారు. స్పిరులినాను ఫేస్ ప్యాక్‌గా కూడా వాడవచ్చు. అలాగే జుట్టుకు ఇది హెయిర్ కండిషనర్‌గా పనిచేస్తుంది. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరిగేలా చేస్తుంది. ఇన్ని లాభాలు ఉన్నాయి కనుక స్పిరులినాను వాడాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. డాక్టర్ సలహా మేరకు మోతాదులో దీన్ని వాడితే అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చని అంటున్నారు.



## పొట్టకు శాంతి

పెరుగు అచ్చమైన పాల ఉత్పత్తి. క్యాల్షియం, విటమిన్ బి %-% 2, విటమిన్ బి- 12, పొటాషియం, మెగ్నీషియం లాంటి ఎన్నో అత్యవసర పోషకాలు ఉంటాయి. సులువుగా అరిగిపోతుంది కూడా. కాబట్టి నిక్షేపంగా తినొచ్చు. సజీవ బ్యాక్టీరియా సమృద్ధంగా ఉండే పెరుగు గొప్ప ప్రొబయోటిక్ ఆహారం. ఇది మంచి బ్యాక్టీరియా కావడంతో పేగుల పనితీరు మెరుగుపడటానికి, జీర్ణవ్యవస్థ చల్లబడటానికి, గడబిడగా ఉన్న కడుపును శాంతపరచడానికి ఎంతగానో ఉపకరిస్తుంది. పెరుగులోని సజీవ బ్యాక్టీరియా వ్యాధికారక క్రిములతో సమర్థంగా పోరాడుతుంది.



## రోజూ వీటిని తీసుకోండి.. మీ ఊపిరితిత్తులు క్లీన్ అవుతాయి.. లంగ్ క్యాన్సర్ రాదు..

ప్రస్తుతం మనం కాలుష్యభరితమైన వాతావరణంలో నివసిస్తున్నాం. ఒకప్పుడు కేవలం నగరాలకు మాత్రమే పరిమితం అయిన కాలుష్యం ఇప్పుడు గ్రామాలకు కూడా వ్యాపించింది. దీంతో ఎక్కడ చూసినా స్వచ్ఛమైన గాలిని పీల్చలేకపోతున్నాం. గాలిలో ఉండే అనేక కాలుష్య కారకాలు మన ఊపిరితిత్తుల్లోకి చేరి మనకు రోగాలను కలగజేస్తున్నాయి. మానవుడు చేస్తున్న అనేక తప్పుల వల్లే గాలిలో కాలుష్యం పెరుగుతుందని నిపుణులు కూడా చెబుతున్నారు. అలాంటి కాలుష్య పూరితమైన వాతావరణంలో నివసిస్తున్నందున ఊపిరితిత్తులు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నాయి. చాలా మందికి కాలుష్యం కారణంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ కూడా వస్తోంది. అయితే ఇలాంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందులో భాగంగానే ఆహారంలో పలు మార్పులు చేసుకోవాలని వారు సూచిస్తున్నారు. కొన్ని రకాల ఆహారాలను మనం నిత్యం తీసుకుంటే దాంతో ఊపిరితిత్తులు శుభ్రంగా మారుతాయి. ఊపిరితిత్తులు అనారోగ్యాల బారిన పడకుండా రక్షించుకోవచ్చు. మనం రోజూ పసుపును అనేక వంటల్లో వాడుతుంటాం. ఊపిరితిత్తులను శుభ్రం చేయడమే కాకుండా వాపులను తగ్గించడంలోనూ పసుపు అద్భుతంగా పనిచేస్తుంది. పసుపును రోజూ పాలలో కలిపి రాత్రి పూట సేవిస్తుండాలి. లేదా పసుపు వేసి మరిగించిన నీళ్లను కూడా తాగవచ్చు. పసుపులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి, ఇందులో ఉండే కర్క్యుమిన్ అనే సమ్మేళనం కాలుష్యం కారణంగా వ్యర్థాలతో నిండిన ఊపిరితిత్తులను బాగు చేస్తుంది. దీంతో ఊపిరితిత్తులు శుభ్రమవుతాయి. అలాగే బెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. బ్లూ బెర్రీలు, స్ట్రాబెర్రీలు, చెర్రీలు, రాస్ప్ బెర్రీలను తరచూ తినాలి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల ఊపిరితిత్తులు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం పాలకూరలో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ఇందులో అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో ఊపిరితిత్తుల్లోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోయి ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. వెల్లుల్లి కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. వెల్లుల్లిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. వెల్లుల్లిని తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే కాలుష్యం కారణంగా ఏర్పడిన వ్యర్థాలను ఊపిరితిత్తుల నుంచి తొలగిస్తుంది. దీంతో ఊపిరితిత్తులు క్లీన్ అవుతాయి. రోజూ 2 వెల్లుల్లి రెబ్బలను పరగడుపునే తింటుంటే మేలు జరుగుతుంది. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా కూడా పనిచేస్తుంది. అందువల్ల రోజూ 2 సార్లు ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు కాస్త అల్లం రసం సేవించాలి. లేదా అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి కూడా తాగవచ్చు. దీంతో కాలుష్యం వల్ల వాపులకు గురైన ఊపిరితిత్తులు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి. ఊపిరితిత్తుల్లోని కాలుష్య కారకాలు బయటకు వెళ్లిపోయి ఆయా భాగాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే గ్రీన్ టీని రోజూ తాగుతున్నా కూడా ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. గ్రీన్ టీలో పాలిఫినాల్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులను శుభ్రం చేస్తాయి.



# మార్కెట్‌కు చమురు సెగ.. భారీ నష్టాల్లో దేశీయ స్టాక్ సూచీలు

**మార్కెట్‌కు చమురు సెగ.. భారీ నష్టాల్లో దేశీయ స్టాక్ సూచీలు పశ్చిమాసియా సంక్షోభం సెగ.. భారతీయ స్టాక్ మార్కెట్లకు గట్టిగానే తగులుతున్నది. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో గల్ఫ్ దేశాల్లో ముడి చమురు ఉత్పత్తి, రవాణా తీవ్రంగా ప్రభావితమవుతున్న విషయం తెలిసిందే. అయితే అమెరికా, ఇజ్రాయెల్‌కు అండగా ఉంటున్నాయన్న కారణంతో పొరుగు దేశాలపై ఇరాన్ మరోసారి బాంబుల వర్షం కురిపించింది.**

## సెన్సెక్స్ 2,497 పాయింట్లు క్షీణత

## 776 పాయింట్లు పతనమైన నిఫ్టీ

ఒక్కరోజే రూ 13 లక్షల కోట్ల సంపద ఆవిరి

గల్ఫ్‌లో పేలుతున్న బాంబులు మదుపరులను వణికిస్తున్నాయి. పొరుగు దేశాల్లోని రిఫైనరీ కాంప్లెక్స్‌లే లక్ష్యంగా దూసుకెళ్లిన ఇరాన్ క్షిపణులు.. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు మంటల్ని రాజేశాయి. భారతీయ ఇంధన అవసరాలకు దిగుమతులే దిక్కైన నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. ఈ క్రమం లో చోటుచేసుకున్న అమ్మకాల ఒత్తిడి.. దేశీయ స్టాక్ మార్కెట్లను కుప్పకూల్చింది. పశ్చిమాసియా సంక్షోభం సెగ.. భారతీయ స్టాక్ మార్కెట్లకు గట్టిగానే తగులుతున్నది. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో గల్ఫ్ దేశాల్లో ముడి చమురు ఉత్పత్తి, రవాణా తీవ్రంగా ప్రభావితమవుతున్న విషయం తెలిసిందే. అయితే అమెరికా, ఇజ్రాయెల్‌కు అండగా ఉంటున్నాయన్న కారణంతో పొరుగు దేశాలపై ఇరాన్ మరోసారి బాంబుల వర్షం కురిపించింది. ఇజ్రాయెల్ తమ ప్రధాన సహజ




వాయువు క్షేత్రాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగినందుకు ప్రతీకారంగా ఖతార్‌లోని కీలకమైన సహజ వాయువు ఉత్పాదక కేంద్రం, కువైట్‌లోని రెండు ఆయిల్ రిఫైనరీలపై దాడి చేసింది. ఈ పరిణామం గ్లోబల్ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరల్ని పరుగులు పెట్టించగా.. గురువారం భారతీయ ఈక్విటీ మార్కెట్లను కుప్పకూల్చింది. ఈ దెబ్బకు దాదాపు ఏడాది కనిష్ఠానికి సూచీలు దిగజారాయి.

### ఇదీ సంగతి..

ఉదయం ఆరంభంలోనే భారీ నష్టాలను చవిచూసిన సూచీలు.. సమయం గడుస్తున్నకొద్దీ మరింతగా ఆ నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 2,496.89 పాయింట్లు లేదా 3.26 శాతం పడిపోయి 74,207.24 వద్ద ముగిసింది. 2024 జూన్ తర్వాత సెన్సెక్స్ ఇంతలా నష్టపోవడం ఇదే తొలిసారి. అంతేగాక 2025 ఏప్రిల్ 7 నుంచి గమనిస్తే.. సెన్సెక్స్ ఈ స్థాయికి దిగజారడం ఇదే ప్రథమం. ఇక ఇంట్రా-డేలోనైతే 2,753.18 పాయింట్లు లేదా 3.58 శాతం కోల్పోయి 74 వేల మార్కుకు దిగువన 73,950.95 వద్దకు చేరింది.

మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 775.65 పాయింట్లు లేదా 3.26 శాతం పతనమై 23,002.15 వద్ద స్థిరపడింది. దీంతో గత మూడు రోజులుగా సెన్సెక్స్ (2,140 పాయింట్లు), నిఫ్టీ (626 పాయింట్లు)లు పొందిన లాభాలు ఆవిరైపోయినైట్టెంది. ఇక సెన్సెక్స్ షేర్లలో ఎటర్నల్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్అండ్‌టీ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఆటో, రియల్టీ, ఆర్థిక సేవలు, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ తదితర రంగాల షేర్లు కుదేలయ్యాయి. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. అమెరికా, ఐరోపా మార్కెట్లూ నీరసంగానే నడుస్తున్నాయి.

### ఆయిల్ స్టాక్స్ ఢమాల్

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు, గ్యాస్ ధరలు భగ్గుమనడంతో దేశీయ స్టాక్ మార్కెట్లలో ఆయిల్ మార్కెటింగ్ సంస్థల షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వచ్చింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ రేటు 114.8 డాలర్లు పలికింది. చమురు శుద్ధితోపాటు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ తదితర రిటైల్ ఇంధన ఉత్పత్తుల అమ్మకాల్లో లాభాలు తగ్గుతాయన్న ఆందోళనలే కారణం. కాగా, బీఎస్ఈలో ప్రభుత్వ రంగ సంస్థ హెచ్‌పీసీఎల్ షేర్ విలువ 7.01 శాతం తగ్గి రూ.324.80 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 7.87 శాతం క్షీణించి 52 వారాల కనిష్ఠాన్ని తాకుతూ రూ.321.80 వద్దకు వెళ్లింది. అలాగే ఇతర సర్కారీ కంపెనీలైన బీపీసీఎల్ షేర్ విలువ 5.83 శాతం పడిపోయి రూ.286 వద్దకు, ఐవోసీఎల్ షేర్ విలువ 3.91 శాతం పతనమై రూ.142.70 వద్దకు దిగజారాయి.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు కుదేలు

దేశీయ బ్యాంకింగ్ రంగంలో రెండో అతిపెద్ద సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు భారీ నష్టాలకు గురయ్యాయి. అటు బీఎస్ఈలో, ఇటు ఎన్ఎస్ఈలో షేర్ల విలువ ఒకానొక దశలో ఏకంగా 52 వారాల కనిష్ఠ స్థాయిని తాకింది. బ్యాంక్ చైర్మన్ పదవికి అతను చక్రవర్తి అనూహ్యంగా రాజీనామా చేయడంతో మదుపరులు ఒక్కసారిగా అమ్మకాలకు తెగబడ్డారు. ఈ క్రమంలోనే సెన్సెక్స్‌లో 5.13 శాతం క్షీణించి ఒక్కో షేర్ విలువ రూ.799.70 వద్ద ముగిసింది. ఇంట్రా-డేలో 8.41 శాతం పతనమై రూ.772 వద్దకు దిగజారడం గమనార్హం. నిఫ్టీలోనూ 5.31 శాతం పడిపోయి రూ.798.20 వద్ద నిలిచింది. ఇంట్రా-డేలో 8.66 శాతం కోల్పోయి రూ.770ని చేరింది. కాగా, ఈ ఒక్కరోజే సంస్థ మార్కెట్ విలువ రూ.65,946.08 కోట్లు ఆవిరై రూ.12,30,896.85 కోట్లకు పరిమితమైంది.

### నష్టాలకు ప్రధాన కారణాలు

**పశ్చిమాసియా సంక్షోభం**
**పెరిగిన ముడి చమురు ధరలు**
**హెచ్‌డీఎఫ్‌సీ చైర్మన్ రాజీనామా**
**మదుపరుల లాభాల స్వీకరణ**
**అమ్మకాల ఒత్తిడిలో చమురు, బ్యాంకింగ్ రంగాల షేర్లు**


ఆసియా, అమెరికా, ఐరోపా మార్కెట్లలో నష్టాలు

ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లు యథాతథం. 12.87 లక్షల కోట్లు మాయం. స్టాక్ మార్కెట్ల భారీ నష్టాల నడుమ లక్షల కోట్ల రూపాయల మదుపరుల సంపద కరిగిపోయింది. బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ ఈ ఒక్కరోజే రూ.12.87 లక్షల కోట్లు హరించుకుపోయింది. బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 3.26 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 3.34 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.77 శాతం క్షీణించాయి. దీంతో ఆయా కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.12, 87,273.89 కోట్లు ఆవిరై రూ.4,26, 13,557.95 కోట్ల (4.61 ట్రిలియన్ డాలర్లు)కు పరిమితమైంది.




## హెచ్‌డీఎఫ్‌సీలో ప్రకంపనలు.. బ్యాంక్ చైర్మన్ పదవికి అటాను చక్రవర్తి రాజీనామా

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. బ్యాంక్ చైర్మన్ పదవికి అటాను చక్రవర్తి రాజీనామా చేశారు. గత రెండేండ్లుగా బ్యాంకులో జరుగుతున్న కొన్ని పద్ధతులు, నిర్ణయాలు తన వ్యక్తిగత విలువలకు, నైతికతకు విరుద్ధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బ్యాంకులో ఏదో తప్పు జరిగిందని ఆరోపించడం లేదు కానీ, వ్యక్తిగత భావజాలం, బ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతులు ఒకేలా లేకపోవడంతో తప్పుకోవాలని నిర్ణయించినట్టు ఈ నెల 17న రాసిన తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. 2021లో బ్యాంక్‌లో చేరిన ఆయన.. 2024లో మరో మూడేండ్లపాటు తన పదవిని పొడిగించారు. మరోవైపు, బ్యాంక్‌లో జరుగుతున్న పరిణామాలపై వెంటనే బోర్డు సమావేశమై తాత్కాలిక నూతన చైర్మన్‌గా కేకే మిస్త్రీని ప్రకటించింది. ఈ నెల 19 నుంచి మూడు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ నియామకానికి రిజర్వు బ్యాంక్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా కేకే మిస్త్రీ మాట్లాడుతూ..బ్యాంకులో ఎలాంటి ఆధిపత్య పోరాటాలు, కార్యాచరణ లోపాలు లేవని స్పష్టంచేశారు. బ్యాంకులో జరుగుతున్న పరిణామాలపై రిజర్వు బ్యాంక్, మరోవైపు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన బ్యాంక్ అని, తగినంత మూలధన నిధులు ఉన్నాయని ఆర్బీఐ స్పష్టంచేసింది.



## జీఎమ్మార్ మరో అవార్డు

జీఎమ్మార్ హైదరాబాద్ విమానాశ్రయానికి మరో అవార్డు లభించింది. స్కైట్రాక్స్ సంస్థ నిర్వహించిన బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా-సౌత్ ఇండియా 2026 అవార్డును సొంతం చేసుకున్నది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు సంస్థ దక్కించుకోవడం ఇది ఐదోసారి కావ డం విశేషం.ప్రపంచస్థాయి ప్రయాణికుల సేవలు అందించడం, అత్యుత్తమ ఆతిథ్యం, సమర్థత, వృత్తిపరమైన సేవలను అందించడంలో విమానాశ్రయ సిబ్బంది చూపుతున్న అంకితభావానికి ఈ అవార్డు ప్రతిఫలంగా నిలిచిందని జీఎమ్మార్ వర్గాలు వెల్లడించాయి.

## రూపీ ఏ92.89.. డాలర్ ముందు దేశీయ కరెన్సీ విలవిల

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రోజుకో రికార్డు స్థాయికి దిగజారుతున్నది. బుధవారం ఫారెక్స్ మార్కెట్‌లో మరోమారు ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ వ్యాల్యూ క్షీణించింది. ఈ ఒక్కరోజే 49 పైసలు పడిపోయి మునుపెన్నడూ లేనివిధంగా 92.89 వద్దకు పతనమైంది. ఉదయం ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్‌పై 92.42 దగ్గర మొదలైన రూపీ ట్రేడింగ్.. అంతకంతకూ బలహీనపడుతూ చివరకు 92.89 వద్ద ముగిసింది.




## ఎయిర్‌టెల్‌కు పెరిగిన కస్టమర్లు

టెలికాం యూజర్లు మరింత పెరిగారు. ఈ ఏడాది తొలి నెలలో భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లోకి 44 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు జత కాగా, రిలయన్స్ జియో పరిధిలోకి 24.37 లక్షల మంది చేరినట్టు టెలికాం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది. దీంతో దేశీయ టెలికాం దిగ్గజం జియో మొత్తం వైర్‌లైస్ సబ్‌స్క్రైబర్లు 49.14 కోట్లకు చేరారు. అలాగే భారతీ ఎయిర్‌టెల్ కస్టమర్లు కూడా 46.77 కోట్లకు చేరుకున్నారు. మరోవైపు, వొడాఫోన్ ఐడియా మరో 4.11 లక్షల మంది మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోయింది. దీంతో కంపెనీ వైర్‌లెస్ కస్టమర్లు 19.9 కోట్లకు చేరారు. అలాగే బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్లు 105.27 కోట్లకు చేరుకున్నారు.

## బీఎండబ్ల్యూ ప్రియం




జర్మనీకి చెందిన విలాసవంతమైన కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ కూడా వాహన ధరలను పెంచుతున్నట్టు ప్రకటించింది. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చేలా అన్ని రకాల మాడళ్ల ధరలను 2 శాతం వరకు సవరిస్తున్నట్టు పేర్కొంది. లాజిస్టిక్, విడిభాగాల ఖర్చులు అధికంకావడంతోపాటు రూపాయి చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోవడం వల్లనే ధరలు పెంచాల్సి వస్తున్నదని బీఎండబ్ల్యూ గ్రూపు ఇండియా ప్రెసిడెంట్, సీఈవో హర్దీప్ సింగ్ బ్రార్ తెలిపారు. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో బీఎండబ్ల్యూ, మినీ బ్రాండ్ కార్లు మరింత ప్రియంకానున్నాయన్నారు.



## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 2,497 పాయింట్లు పతనం.. రూ.14 లక్షల కోట్ల సంపద ఆవిరి

కాశీష్ని మీఖితీనెవ్ : భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి దాదాపు రూ.14 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైన గంటలోనే దాదాపు రూ.7.6 లక్షలు మార్కెట్ నష్టపోయింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 2496.89 పాయింట్ల నష్టంతో 74,207.24 వద్ద ముగిసింది. ఒక దశలో సెన్సెక్స్ 2700 పాయింట్ల మేర కనిష్టాన్ని తాకింది. మరోవైపు నిఫ్టీ కూడా భారీ నష్టాల్ని చవిచూసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి నిఫ్టీ 775 పాయింట్లు నష్టపోయి 23,002 పాయింట్ల వద్ద ముగిసింది. సెన్సెక్స్, నిఫ్టీలు 3.26 శాతం నష్టాల్ని నమోదు చేశాయి. వరుసగా మూడు రోజులు లాభాలు చవిచూసిన మార్కెట్లు నాలుగో రోజైన గురువారం మాత్రం భారీ పతనాన్ని నమోదు చేశాయి. బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల విలువ రూ.438.63 లక్షల కోట్లు ఉండగా, గురువారం దాదాపు రూ.14 లక్షల కోట్లు నష్టపోయింది. మిడిల్ ఈస్ట్‌లో యుద్ధం, గల్ఫ్ దేశాల్లోని చమురు క్షేత్రాలపై ఇరాన్ దాడులు వంటి అంశాలు మార్కెట్‌కు ప్రతికూలంగా మారాయి. ఇదే సమయంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తాత్కాలిక ఛైర్మన్ అతాను చక్రవర్తి రాజీనామా చేయడంతో ఆ బ్యాంకు షేర్లు దాదాపు 9 శాతం పతనమయ్యాయి. ఇది కూడా మార్కెట్‌పై ప్రభావం చూపించింది. మరోవైపు అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. గురువారం బ్యారెల్ క్రూడాయిల్ ధర 114 డాలర్లకు చేరింది. యుద్ధానికి ముందు 90 డాలర్ల వద్ద ఉన్న చమురు ధర ఇప్పుడు గణనీయంగా పెరిగింది. అలాగే అమెరికన్ ఫెడరల్ బ్యాంక్ నిర్ణయం కూడా మార్కెట్‌ను ప్రభావితం చేసింది.

## దిగొస్తున్న బంగారం.. రూ 7 వేలు తగ్గిన తులం ధర

**దిగొస్తున్న బంగారం.. రూ 7 వేలు తగ్గిన తులం ధర బంగారం కొండ దిగుతున్నది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడం, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మరింత ముదురుతుండటం, అమెరికా ఫెడరల్ రిజర్వు ఈసారి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతూ తీసుకున్న నిర్ణయంతో ధరలు భారీగా పడిపోయాయి.**



బంగారం కొండ దిగుతున్నది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడం, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మరింత ముదురుతుండటం, అమెరికా ఫెడరల్ రిజర్వు ఈసారి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతూ తీసుకున్న నిర్ణయంతో ధరలు భారీగా పడిపోయాయి. బంగారం ధర అయితే ఏకంగా రూ.7 వేలు తగ్గింది. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.7,000 లేదా 4.37 శాతం తగ్గి రూ.1,53,300కి దిగొచ్చింది. అంతకుముందు ఇది రూ.1,60,300గా ఉన్నది. ఈ ఏడాది మొదట్లో చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.1.83 లక్షలకు చేరుకున్న పుత్తడి ధర ప్రస్తుతానికి రూ.29,700 లేదా 16.23 శాతం తగ్గినట్టు అయిందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. ద్రవ్యోల్బణ భయాలు చుట్టుముట్టనుండటంతో అమెరికా ఫెడ్, బ్యాంక్ ఆఫ్ జపాన్ వంటి సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లు యథాతథ స్థితికి మొగ్గుచూపడం కారణమని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ రీసర్చ్ దిలీప్ పార్మర్ తెలిపారు.

### 18 వేలు దిగిన కిలో వెండి

పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండటంతోపాటు గ్లోబల్‌గా సిల్వర్ ధరలు భారీగా పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొస్తున్నాయి. కిలో వెండి రూ.17,800 లేదా 7 శాతం తగ్గి రూ.2,38,700కి చేరుకున్నది. జనవరి 29న రికార్డు స్థాయి రూ.4.04 లక్షలకు చేరుకున్న కిలో వెండి ప్రస్తుతం రూ.2.38 లక్షలకు పడిపోయింది. నికరంగా రూ.1,65,800 లేదా 41 శాతం తగ్గినట్టు అయింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 100 డాలర్లకు పైగా పడిపోయి 4,700 డాలర్ల దిగువకు జారుకున్నది. గత రెండు రోజుల్లో గోల్డ్ ధర 300 డాలర్లు తగ్గినట్టు అయింది. అలాగే వెండి కూడా 4.88 డాలర్లు లేదా 6.48 శాతం పతనం చెంది 70.49 డాలర్లకు చేరుకున్నది.

# భారత్‌లో వరల్డ్ ఇండోర్ అథ్లెటిక్స్

భారత్ మరో ప్రతిష్టాత్మక క్రీడాటోర్నీకి ఆతిథ్యమివ్వబోతున్నది. ఇప్పటికే 2030 కామన్వెల్త్ గేమ్స్ ఆతిథ్య హక్కులు దక్కించుకున్న భారత్ తాజాగా 2028 వరల్డ్ ఇండోర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ టోర్నీకి వేదిక కాబోతున్నది. గురువారం టూరన్(పోలండ్) వేదికగా జరిగిన వరల్డ్ అథ్లెటిక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని వరల్డ్ అథ్లెటిక్స్ ఉపాధ్యక్షుడు అదిల్లె సుమరివాల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే మెగాటోర్నీకి ఆతిథ్యమివ్వనున్న భువనేశ్వర్‌లో కళింగ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్టేడియం కాంప్లెక్స్‌ను ఇద్దరు సభ్యులతో కూడిన వరల్డ్ అథ్లెటిక్స్ బృందం పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. రెండేండ్ల తర్వాత జరిగే టోర్నీలో మొత్తం 26 ఈవెంట్లలో అథ్లెట్లు పోటీపడనున్నారు. పురుషులకు 13, మహిళలకు 13 విభాగాల చొప్పున కేటాయించారు. ఇందులో 60మీ, 400మీ, 800మీ, 1500మీ, 3000మీ, 60మీ హార్డిల్స్, 4x 400 రిలే, హైజంప్, పోల్‌వాల్ట్, లాంగ్‌జంప్, ట్రిపుల్ జంప్, షాట్‌పుట్, హెప్టాథ్లాన్‌కు చోటు కల్పించారు. దేశంలో అథ్లెటిక్స్‌కు పెరుగుతున్న ఆదరణకు ఇది ఉదాహరణ అని జాతీయ అథ్లెటిక్స్ అసోసియేషన్(ఏఎఫ్ఐ) అధ్యక్షుడు బాహుదూర్‌సింగ్ తెలిపారు. ఇదిలా ఉంటే 2028 ఏషియన్ ఇండోర్ అథ్లెటిక్స్ టోర్నీకి కూడా భారత్ వేదికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.






# ఐర్లాండ్‌లో భారత్ టూర్

ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ముందు భారత క్రికెట్ జట్టు ఐర్లాండ్‌లో పర్యటించనుంది. టీ20 ప్రపంచకప్ డిఫెండింగ్ చాంపియన్ హోదాలో భారత్ జూన్‌లో ఐర్లాండ్‌తో తలపడనుంది. వాస్తవానికి జూన్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో ఏకైక టెస్టుతో పాటు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత జూలై 1 నుంచి 19 తేదీ మధ్య ఇంగ్లండ్‌తో ఐదు టీ20లు, మూడు వన్డేల్లో తలపడనుంది. అయితే ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్ సిరీస్ మధ్యలో ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ విషయాన్ని ఐర్లాండ్స్ హై ఫెర్ఫార్మెన్స్ డైరెక్టర్ గ్రహమ్ వెస్ట్ పేర్కొన్నాడు. ఇటీవల టీ20 ప్రపంచకప్ వైఫల్యంతో ఐర్లాండ్ టీ20 కెప్టెన్సీ నుంచి పాల్ స్టిర్లింగ్ తప్పుకున్నాడు. 2028 టీ20 ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించాలన్న పట్టుదలతో ఉన్న ఐర్లాండ్ ఆ దిశగా నాయకత్వ మార్పులకు సిద్ధమైంది.

# నాథన్ ఎలీస్ ఔట్



ఐదుసార్లు ఐపీఎల్ చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్(సీఎస్‌కే) లీగ్‌కు ముందే ఎదురుదెబ్బ తగిలింది. కండరాల గాయంతో ఆస్ట్రేలియా పేసర్ నాథన్ ఎలీస్ లీగ్ మొత్తానికి దూరమయ్యాడు. ఈ విషయాన్ని లీగ్ వర్గాలు ఒక ప్రకటనలో అధికారికంగా ధృవీకరించాయి. శ్రీలంక స్టార్ పేసర్ మతీశ పతిరన..కోల్‌కతా నైట్‌రైడర్స్ మారిన నేపథ్యంలో పేస్ దళాన్ని ముందుకు నడిపిస్తాడనుకున్న ఎలీస్ కూడా గాయంతో నిష్క్రమించాడు. అయితే ఎలీస్ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని సీఎస్‌కే పేర్కొంది. ఇప్పటి వరకు 17 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 19 వికెట్లు తీసిన ఎలీస్‌ను గత వేలంలో సీఎస్‌కే రూ.2 కోట్లకు తీసుకుంది.

# తన్వి ముందంజ



ఒర్లీన్స్ మాస్టర్స్ టోర్నీలో భారత యువ షట్లర్ తన్విశర్మ ముందంజ వేసింది. పోటీల రెండో రోజైన గురువారం జరిగిన మహిళల సింగిల్స్‌లో తన్వి 21-14, 21-17తో భారత్‌కే చెందిన అన్మోల్ కర్బ్‌పై అద్భుత విజయం సాధించింది. ఆది నుంచే తనదైన దూకుడు కనబరిచిన ఈ వరల్డ్ జూనియర్ చాంపియన్‌షిప్ రజత విజేత వరుస గేముల్లో ప్రత్యర్థిని చిత్తుచేసింది. మెరుపు స్మాష్‌లకు తోడు నెట్‌గేమ్, డ్రాప్ షాట్లతో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసింది. మరోవైపు పురుషుల డబుల్స్‌లో హరిహరణ్ అమ్సకరుణన్, ఎమ్ఆర్ అర్జున్ ద్వయం 26-24, 21-4తో అలెగ్జాండర్ డున్, ఆడమ్ ప్రింగ్లె జోడీపై గెలిచి క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది.



# ఆఖరి ఆటకు వేళైందా?

ప్రపంచంలోనే అత్యంత ధనిక లీగ్‌గా వర్ధిల్లుతున్న ఐపీఎల్‌కు మూలస్తంభంగా భావిస్తున్న మహేంద్రసింగ్ ధోనీ ఆఖరి ఆటకు వేళయ్యిందా? అంటే ఆసక్తికర సమాధానం వినిపిస్తున్నది. ప్రతీ ఐపీఎల్ సీజన్‌కు ముందు ధోనీ ఈసారి కచ్చితంగా వీడ్కోలు పలుకుతాడంటూ వార్తలు రావడం, అంతే సర్వసాధారణంగా మళ్లీ తర్వాత సీజన్‌లో ఆడటం జరుగుతున్నది. ఐపీఎల్ మొదలైన 2008 నుంచి ఇప్పటి వరకు లీగ్‌తో కొనసాగుతున్న మహీ ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకమని చెప్పాలి. నాలుగు పదుల వయసులోనూ తనదైన క్రికెట్ పరిజ్ఞానంతో చెన్నైని ఇప్పటి వరకు ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిపిన ధోనీ ఈ సీజన్‌లో వీడ్కోలు పలుకుతాడా లేదా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

### తప్పకుండా కాదు!

సరిగ్గా ఆరేండ్ల క్రితం 2020లో మహేంద్రసింగ్ ధోనీ ఆసక్తికర సమాధానమిచ్చాడు. ప్రముఖ వ్యాఖ్యాత డానీ మారిసన్ మాట్లాడుతూ యెల్లో జెర్సీలో మీకు ఇది ఆఖరి మ్యాచా అన్న మాటకు ధోనీ 'డెఫినెట్లీ నాట్' అంటూ తన శైలిలో సమాధానమిచ్చాడు. అప్పటి నుంచి చెన్నై అభిమానులు ప్రతీ సీజన్‌లో ఈ స్లోగన్‌తో తలాకు మద్దతుగా నిలుస్తూ వస్తున్నారు. తన రిటైర్మెంట్ వార్తలు వచ్చిన ప్రతీసారి అందరి అంచనాలు తలకిందులు చేస్తూ ఈ 44 ఏండ్ల దిగ్గజ క్రికెటర్ చెన్నైతో కలిసి కొనసాగుతున్నాడు. గత సీజన్లలాగే ఈసారి ధోనీ రిటైర్మెంట్‌పై ఊహాగానాలు వెలువడుతున్నాయి. అయితే వీటిని పటాపంచలు చేస్తూ సహచర క్రికెటర్లతో కలిసి మహీ నెట్స్‌లో చెమటోడుస్తూనే ఉన్నాడు.




# మెస్సీ ఏ 900.. రొనాల్డో సరసన చోటు

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీకి మరో రికార్డు దాసోహమైంది. తన అద్భుత ఆటతీరుతో ఇప్పటికే లెక్కకు మిక్కిలి రికార్డులు తన పేరిట లిఖించుకున్న మెస్సీ తాజాగా మరో ఘనత దక్కించుకున్నాడు. సీవోఎన్‌సీఏసీఏఎఫ్ చాంపియన్స్ టోర్నీలో భాగంగా నాశ్‌విల్లేతో జరిగిన పోరులో ఇంటర్‌మియామి తరఫున బరిలోకి దిగిన మెస్సీ తన కెరీర్‌లో 900 గోల్స్ చేశాడు. మ్యాచ్ మొదలైన ఏడో నిమిషంలోనే మెస్సీ..ప్రత్యర్థి డిఫెండర్లను ఏమారుస్తూ బంతిని చాకచక్యంగా పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకుంటూ కండ్లు చెదిరే రీతిలో గోల్ కొట్టాడు. తద్వారా క్లబ్, జాతీయ, అంతర్జాతీయ స్థాయి టోర్నీల్లో ఓవరాల్‌గా 900 గోల్ మార్క్ అందుకున్నాడు. తద్వారా పోర్చుగల్ సాకర్ ఐకాన్ క్రిస్టియానో రొనాల్డో సరసన రొనాల్డో నిలిచాడు. అయితే ఈ ఫీట్ అందుకునేందుకు మెస్సీ కంటే రొనాల్డోకు 94 మ్యాచ్‌లు అవసరమయ్యాయి. ఇదిలా ఉంటే బ్రెజిల్ సాకర్ దిగ్గజం పీలే ఖాతాలో వెయ్యికి పైగా గోల్స్ ఉన్నట్లు అనధికారిక రికార్డులు చెబుతున్నాయి. మొత్తంగా కోట్లాది మంది ఆరాధ్య ప్లేయర్ అయిన మెస్సీ మరోమారు తన సత్తాఏంటో ప్రపంచానికి చాటిచెప్పిన వైనంపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఆ బిజినెస్ మ్యాన్ తో అనుష్క పెళ్లి.. అసలు విషయం చెప్పేసిన స్వీటీ

స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి పెళ్లి వార్తలు రావడం ఇదేమీ మొదటి సారి కాదు. వాటిని ఖండించడం స్వీటీకి కొత్తేమీ కాదు. అయితే ఈసారి అనుష్క పెళ్లి రూమర్లపై ఆమె టీమ్ చాలా ఘాటుగా రియాక్ట్ అయ్యింది. ముఖ్యంగా ప్రతిసారీ అనుష్క ఏజ్ గురించి మాట్లాడడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ఈ మధ్యన పెద్దగా సినిమాలు చేయడం లేదు. ఎన్నో ఆశలు పెట్టుకున్న ఘాటీ బాక్సాఫీస్ వద్ద దారుణంగా బోల్తా పడింది. దీని తర్వాతి ప్రాజెక్టు గురించి అనుష్క టీమ్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సినిమాల సంగతి పక్కన పెడితే.. తన పెళ్లి రూమర్లతో తరచూ వార్తల్లో నిలుస్తోంది స్వీటీ. గతంలో ఎన్నో సార్లు ఆమె పెళ్లి గురించి ప్రచారం జరిగింది. ఆ బిజనెస్ మ్యాన్ తో పెళ్లి, ఆ హీరో తో వివాహం అంటూ వార్తలు పుట్టుకొచ్చాయి. కానీ అందులో ఎలాంటి నిజం లేదని తేలిపోయింది. ఇప్పుడు కూడా ఓ బిజినెస్‌మ్యాన్‌ని అనుష్క పెళ్లి చేసుకోనుందని మళ్లీ రూమర్స్ వచ్చాయి. గతంలోనూ ఇలాంటి రూమర్స్ రాగే అనుష్క పెద్దగా స్పందించలేదు. అయితే ఇప్పుడు మాత్రం ఆమె బాగా సీరియస్ అయ్యింది. ఈ మేరకు అనుష్క పెళ్లిపై వస్తోన్న వార్తలను ఖండిస్తూ ఆమె టీమ్ ఒక నోట్ విడుదల చేసింది. 'ఒకరి జీవితాన్ని రోజువారీ న్యూస్‌గా మార్చేముందు కనీసం అది నిజమా కాదా అని కూడా చూడటం లేదు. ఊహించడం, అంచనా వేయడం, అనధికారిక సమాచారాన్ని పదేపదే ప్రచురించడం ఏ మాత్రం కరెక్ట్ కాదు. ఆమె వయసుపై అనవసరమైన శ్రద్ధ చూపడం, ప్రతి పోస్టులో '44' అనే నంబర్‌ని ఏదో వివాదాస్పదమైన అంశంలా హైలైట్ చేయడం అన్నింటికంటే నిరాశ కలిగించే విషయం. వయసు అంత పెద్ద సమస్య అయితే.. హీరోల విషయంలో కూడా అంత ఉత్సాహం ఎందుకు కనిపించడం లేదు? మహిళలకే ఎందుకు భిన్నంగా ఉంటుంది. అనుష్క శెట్టి తన కెరీర్‌ని ప్రతిభ, గౌరవంతో నిర్మించుకున్నారు. ఆమె ఎప్పుడూ పీఆర్ స్టంట్స్‌పై ఆధారపడలేదు'. 'అనుష్క వ్యక్తిగత జీవితాన్ని రహస్యంగా ఉంచుకోవాలనుకుంటుంది. అలాంటి మహిళను ఇలా టార్గెట్ చేయడం అన్యాయం. ప్రతిఒక్కరూ తమ జీవితంలో జరిగే విషయాలనీ అందరికీ చెప్పాలనుకోరు. ఆ నిర్ణయాన్ని అందరమూ గౌరవించాలి. వివాహం వ్యక్తిగత విషయం. ఇది బ్రేకింగ్ న్యూస్ కాదు. ట్రెండ్ కాదు. కేవలం వ్యూస్ కోసం సెన్సేషనలైజ్ చేయాల్సిన విషయం అంతకంటే కాదు. ఇకనైనా బాధ్యతగా వ్యవహరించండి. హద్దులని గౌరవించండి. ప్రచురించే ముందు నిజమేదో? అబద్ధమేదో పూర్తిగా నిర్ధారించుకోండి. హీరోయిన్లని కూడా హీరోలతో సమానంగా గౌరవించండి' అని అనుష్క టీమ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది.



'పెద్ది' నుంచి వచ్చిన మొదటి సింగిల్ చికిరి చికిరి సాంగ్‌లో ఓ దృశ్యం

# అప్పుడు కూతురిగా.. ఇప్పుడు కోడలిగా ప్రేమను అందిస్తున్నారు.. ఎమోషనల్ అయిన రష్మిక

తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్యవం ఎంతో ఘనంగా జరుగుతుంది.ఈ అవార్డుల వేడుకలో రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఇరగదీశారు అలాగే హీరోయిన్ రష్మిక మందన్న గర్ల్ ఫ్రెండ్ సినిమాకు గాను అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో రష్మిక మందన్న మాట్లాడుతూ.. గతంలో నేను ట్రోల్స్ ఎదుర్కొన్నా.. ఇప్పుడు నాకు రాష్ట్ర అవార్డు వచ్చింది ఎంతో సంతోషంగా ఉంది. గర్ల్ ఫ్రెండ్ సినిమాకు అవార్డు రావడంతో ఎంతో ఆనందంగా ఉందని రష్మిక తెలిపింది. అలాగే ఆమె మాట్లాడుతూ.. కోడలిగా రాక ముందు.. కూతురిగా నాకు ప్రేమ అందించారు. ఇప్పుడు తెలంగాణ కోడలిగా ప్రేమను అందిస్తున్నారు ఎంతో సంతోషంగా ఉంది అని రష్మిక తెలిపింది. రేంవత్ రెడ్డి సర్ మీ చేతులు మీదగా అవార్డు అందుకోవటం చాలా స్పెషల్. జ్యూరీ అందరికీ చాలా థ్యాంక్స్. నా పెర్ఫామెన్స్‌కు అవార్డు రావటం చాలా గర్వంగా ఉంది. ఈ అవార్డు ఇలాంటి సినిమాలు మరిన్ని చేయడానికి కాన్ఫిడెన్స్ ఇచ్చింది. ఈ సినిమా రాహుల్ రవీంద్రన్ వల్లే జరిగింది. సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున థాంక్యూ ఈ ఇండస్ట్రీకి వచ్చినప్పుడు అందరూ నన్ను ఓ కూతురిలా ఆదరించారు..ఇప్పుడు ఓ కోడలిలా మీ ముందున్నా... అందరూ నా ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకోండి. అంటూ చెప్పుకొచ్చింది రష్మిక. రష్మిక మాట్లాడుతుండగా విజయ్ దేవరకొండ తల్లి, రష్మిక అత్తగారు ఎమోషనల్ అయ్యారు.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020